# ఆనందకరమైన

## గణితం

### 1వ తరగతి

© NCERT
not to be republished

QRickit
0124

विद्यया ऽमृतमश्नुते
एन सी ई आर टी
NCERT

राष्ट्रीय शैक्षिक अनुसंधान और प्रशिक्षण परिषद्
NATIONAL COUNCIL OF EDUCATIONAL RESEARCH AND TRAINING

**0124 – ఆనందకరమైన గణితం**
1వ తరగతి పాఠ్యపుస్తకం

ISBN 978-93-5292-505-6

**మొదటి సంచిక**
*మే 2023 వైశాఖ 1945*

**పిడి 1000టి బిఎస్**

**© *జాతీయ విద్యా పరిశోధన మరియు శిక్షణా సంస్థ, 2023***

**అన్ని హక్కులు రిజర్వ్ చేయబడ్డాయి**

- ఈ ప్రచురణలోని ఏ భాగాన్ని ప్రచురణకర్త ముందస్తు అనుమతి లేకుండా, ఎలక్ట్రానిక్, మెకానికల్, ఫోటోకాపీ, రికార్డింగ్ లేదా ఇతరత్రా ఏ రూపంలోనైనా లేదా ఏదైనా పద్ధతిలో తిరిగి రూపొందించడం, తిరిగి పొందే వ్యవస్థలో నిల్వ చేయడం లేదా ప్రసారం చేయడం చేయరాదు.
- ప్రచురణకర్త సమ్మతి లేకుండా ఏ విధమైన బైండింగ్ లేదా కవర్ రూపంలో రుణంగా ఇవ్వకూడదు, తిరిగి విక్రయించకూడదు, అద్దెకు తీసుకోరాదు లేదా పారవేయకూడదు అనే షరతుకు లోబడి ఈ పుస్తకం విక్రయించబడుతుంది.
- ఈ పేజీలో ముద్రించబడిన ధరనే ఈ ప్రచురణ యొక్క సరైన ధర. రబ్బరు స్టాంప్ లేదా స్టిక్కర్ మరియు మరేదైనా ఇతర మార్గాల ద్వారా సూచించబడిన, సవరించిన ధర ఆమోదయోగ్యం కాదు.

**ప్రచురణ కార్యాలయాల విభాగం, జా.వి.ప.శి.సం.**

NCERT క్యాంపస్,
శ్రీ అరబిందో మార్గ్,
**న్యూఢిల్లీ 110 016** **ఫోన్ : 011-26562708**

108, 100 ఫీట్ రోడ్డు,
హోస్డకేరిహల్లి ఎక్స్టెన్షన్,
బనశంకరి III స్టేజ్,
**బెంగళూరు 560 085** **ఫోన్ : 080-26725740**

నవజీవన్ ట్రస్ట్ బిల్డింగ్,
P.O.నవజీవన్,
**అహ్మదాబాద్ 380 014** **ఫోన్ : 079-27541446**

సి డబ్ల్యూ సి క్యాంపస్,
దాన్కల్ బస్ స్టాప్ ఎదురుగా,
పనిహాటి,
**కోల్ కతా 700 114** **ఫోన్ : 033-25530454**

సి డబ్ల్యూ సి కాంప్లెక్స్,
మాలిగావ్,
**గౌహతి 781 021** **ఫోన్ : 0361-2674869**

**₹ 65.00**

*NCERT* వాటర్‌మార్క్‌తో *80 GSM* పేపర్‌పై ముద్రించబడింది

కార్యదర్శి, జాతీయ విద్యా పరిశోధన మరియు శిక్షణా సంస్థ, శ్రీ అరబిందో మార్గ్, న్యూఢిల్లీ 110 016 ద్వారా ప్రచురణ విభాగంలో ప్రచురించబడింది మరియు శ్రీ రామ్ ప్రింటర్స్, డి-6 & ఎఫ్-455, సెక్టార్-63, నోయిడా - 201301 (U.P.) వద్ద ముద్రించబడింది.

**ప్రచురణ బృందం**

| | | |
|---|---|---|
| ప్రచురణ విభాగం, విభాగాధిపతి | : | అనూప్ కుమార్ రాజ్‌పుత్ |
| చీఫ్ ప్రొడక్షన్ ఆఫీసర్ | : | అరుణ్ చిట్కారా |
| చీఫ్ బిజినెస్ మేనేజర్ | : | విపిన్ దేవన్ |
| చీఫ్ ఎడిటర్ (ఇన్‌చార్జ్) | : | బిజ్నన్ సుతార్ |
| ప్రొడక్షన్ అధికారి | : | అతుల్ సక్సేనా |

**కవర్**
సంతోష్ మిశ్రా

© NCERT not to be republished

# ముందుమాట

పిల్లల యొక్క  అత్యంత నిర్మాణాత్మక సంవత్సరాలలో సమగ్ర అభివృద్ధిని పెంపొందించే గొప్ప సంప్రదాయాన్ని భారతదేశం కలిగి ఉంది. ఈ సంప్రదాయాలు తమ కుటుంబం, దగ్గరి బంధువులు, సంఘం మరియు సంరక్షణ, అభ్యసనానికి సంబంధించిన అధికారిక సంస్థలు పరిపూరకరమైన పాత్రను పోషిస్తాయి. పిల్లల జీవితంలో మొదటి ఎనిమిదేళ్లను ఉద్దేశించి, ఈ సంపూర్ణ విధానం - తరతరాలుగా సంస్కరించే సంస్కారాన్ని పెంపొందించడం - తరువాతి సంవత్సరాల్లో పిల్లల ఎదుగుదల, ఆరోగ్యం, ప్రవర్తన మరియు అభిజ్ఞా సామర్థ్యాల యొక్క ప్రతి అంశంపై క్లిష్టమైన మరియు సానుకూల జీవితకాల ప్రభావాన్ని కలిగి ఉంటుంది.

పిల్లల జీవితకాల అభివృద్ధిలో ప్రారంభ సంవత్సరాల ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకొని, నియత విద్య మరియు పిల్లల సంరక్షణపై ప్రత్యేక దృష్టిని సారించడం కోసం జాతీయ విద్యా విధానం 2020 (NEP 2020) 5+3+3+4 పాఠ్యప్రణాళిక మరియు బోధనా నిర్మాణాన్ని రూపొందించింది. మొదటి ఐదు సంవత్సరాలు  3-8 సంవత్సరాల వయసుకు సంబంధించినది, దీనికి పునాది దశ (Foundational Stage) అని పేరు పెట్టారు. 1 మరియు 2 తరగతులు ఈ పునాది దశలో అంతర్భాగం.  3-6 సంవత్సరాల వయస్సు నుండి ప్రారంభమయ్యే 'బాలవాటిక'లో పిల్లల సమగ్ర అభివృద్ధికై జాగ్రత్త తీసుకోబడుతుంది.  ఈ క్లిష్టమైన పునాది దశలో పొందిన అనుభవాలపై ఒక వ్యక్తి యొక్క జీవితకాల  అభ్యాసం, సామాజిక మరియు భావోద్వేగ ప్రవర్తన మరియు సంపూర్ణ ఆరోగ్యం ఆధారపడి ఉంటాయి.

ఈ దశ కోసం ప్రత్యేకంగా జాతీయ పాఠ్యప్రణాళిక ముసాయిదాను  అభివృద్ధి చేయాలని జాతీయ విద్యా విధానం సిఫార్సు చేసింది. ఇది పిల్లల అభ్యసన తొలి దశలో నాణ్యమైన విద్యను అందించడానికి, మొత్తం విద్యా వ్యవస్థను సమగ్రంగా మార్గనిర్దేశం చేయడానికి తోడ్పడుతుంది. తద్వారా పాఠశాల విద్య యొక్క  తదుపరి దశలకు ఈ నాణ్యతను తీసుకువెళుతుంది. NEP 2020 లో వివరించబడిన సూత్రాల మరియు లక్ష్యాల ఆధారంగా - అలాగే అనేక విభాగాల (న్యూరోసైన్స్ మరియు ప్రారంభపు ప్రాథమిక విద్యతో సహా) పరిశోధనల ఆధారంగా , అనుభవాలు మరియు క్షేత్ర స్థాయి నుండి సేకరించిన జ్ఞానం మరియు మన దేశం యొక్క ఆకాంక్షలు మరియు లక్ష్యాలపై  జాతీయ పాఠ్యప్రణాళిక ముసాయిదా  - ఫౌండేషనల్ స్టేజ్ (NCF-FS) అభివృద్ధి చేయబడి, 22 అక్టోబర్ 2022న విడుదల చేయబడింది. తదనంతరం, NCF-FS యొక్క పాఠ్య ప్రణాళిక అంశాలకు  జీవం పోయడానికి పాఠ్యపుస్తకాలు అభివృద్ధి చేయబడ్డాయి.  కుటుంబం, సమాజంలోని ముఖ్యమైన అభ్యసన వనరులను గుర్తించడం ద్వారా పాఠ్యపుస్తకాలు తరగతి గదిలో అభ్యసనాన్ని మరియు పిల్లల నిజ జీవితానికి అన్వయం చేయడానికి ప్రయత్నిస్తాయి.

© NCERT not to be republished

తైత్తిరీయ ఉపనిషత్తులో విశదీకరించబడిన పంచకోషీయ వికాసం (మానవ వ్యక్తిత్వం యొక్క ఐదు తొడుగుల అభివృద్ధి) NCF-FSలోని విధానంలో ప్రతిబింబిస్తుంది. NCF-FS ఐదు అభ్యసన క్షేత్రాలను వివరిస్తుంది, అవి భౌతిక మరియు శారీరక; సామాజిక-భావోద్వేగ; అభిజ్ఞాన ; భాష మరియు అక్షరాస్యత; మరియు సాంస్కృతిక మరియు సౌందర్యం. ఇవి భారతీయ సంప్రదాయంలోని పంచకోషం అయిన అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ మరియు ఆనందమయ అనే ఐదు కోషాలను సూచిస్తాయి. అంతేకాకుండా, పాఠశాల ఆవరణలో అభివృద్ధి చెందే జ్ఞానం, నైపుణ్యాలు మరియు వైఖరులతో ఇంట్లో పిల్లల అనుభవాలను సమగ్రపరచడంపై కూడా ఇది దృష్టి సారిస్తుంది. 1 మరియు 2 తరగతులతో కూడిన NCF-FS, నేర్చుకోవడానికి ఆట ఆధారిత విధానాన్ని కూడా సూచిస్తుంది. ఈ విధానం ప్రకారం, పుస్తకాలు అభ్యసన ప్రక్రియలో ముఖ్యమైన భాగంగా ఉంటాయి; అయినప్పటికీ, కృత్యాలు, బొమ్మలు, ఆటలు, సంభాషణ, చర్చ మరియు మొదలైన వాటితో సహా అనేక బోధనా సాధనాలు మరియు పద్ధతులలో పుస్తకాలు అనేవి ఒకటి మాత్రమే అని అర్థం చేసుకోవడం కూడా చాలా ముఖ్యం. ఇది పుస్తకాల నుండి నేర్చుకునే ప్రబలమైన వ్యవస్థ నుండి మరింత అనుకూలమైన ఆటల ద్వారా మరియు సామర్థ్య-ఆధారిత అభ్యసన వ్యవస్థకు దారులు వేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది . ఇక్కడ పిల్లలు వారు చేసే పనిలో మరియు నేర్చుకునే వాటితో నిమగ్నమవ్వడం ప్రధానమైనది. అందువల్ల, ఈ వయస్సు పిల్లల కోసం పూర్తిగా ఆట-ఆధారిత బోధనా విధానాన్ని ప్రోత్సహించడానికి చేతిలో ఉన్న పుస్తకాన్ని ఒక పరికరంగా చూడాలి.

ప్రస్తుత పాఠ్యపుస్తకం సామర్థ్య- ఆధారిత అంశాలను సరళమైన, ఆసక్తికరమైన మరియు ఆకర్షణీయమైన రీతిలో అందించడానికి ప్రయత్నిస్తుంది. మూస పద్ధతులను బద్దలు కొడుతూ అనేక వచనం మరియు చిత్రాల ద్వారా దానిని ప్రగతిశీలంగా మార్చే ప్రయత్నం జరిగింది. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కేంద్రమైన పిల్లల స్థానికత, సంప్రదాయాలు, సంస్కృతి, భాషా వినియోగం మరియు భారతదేశ మూలాలు పుస్తకాలలో ప్రతిబింబిస్తాయి. పిల్లల కోసం దీనిని మరింత ఆకర్షణీయంగా మరియు ఉల్లాసభరితంగా మార్చడానికి ప్రయత్నించడం జరిగింది. ఈ పుస్తకం కళలు మరియు క్రాఫ్ట్‌లను అనుసంధానించడం ద్వారా వాటిలో అంతర్లీనంగా ఉన్న సౌందర్య భావనను పిల్లలు అభినందించేందుకు తోడ్పడుతుంది. పాఠ్యపుస్తకం పిల్లలకు వారి సందర్భోచితమైన అంతర్లీన భావనలను అర్థం చేసుకోవడానికి కావాల్సిన పరిస్థితులపై అవగాహనను అందిస్తుంది. విషయ పరంగా తేలికగా ఉన్నప్పటికీ, ఈ పాఠ్యపుస్తకం చాలా అంశాలతో సమృద్ధిగా ఉంటుంది. బొమ్మలు, ఆటలు మరియు అనేక ఇతర కృత్యాల ద్వారా నేర్చుకునే పద్ధతులను ఏకీకృతం చేయడం ద్వారా ఇది విభిన్న అనుభవాలను అందిస్తుంది. పిల్లలు క్లిష్టమైన ఆలోచనా విధానం మరియు సమస్యా పరిష్కార సామర్థ్యాలను పెంపొందించుకోవడంలో సహాయపడే ప్రశ్నలు ఇందులోఉంటాయి. అంతేకాకుండా, పాఠ్యపుస్తకంలో మన పర్యావరణం పట్ల అవసరమైన సున్నితత్వాన్ని పెంపొందించడానికి సహాయపడే అంశాలు మరియు కార్యకలాపాలు ఉన్నాయి. NEP 2020 సిఫార్సుల ప్రకారం స్థానిక దృక్కోణంతో అంశాలను జోడించడానికి / అనుకూలంగా మార్చడానికి రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు ఇది

© NCERT not to be republished

విస్తారమైన అవకాశాన్ని కూడా అందిస్తుంది.

పునాది దశ (Foundational Stage)కు సంబంధించిన పాఠ్యప్రణాళిక మరియు బోధనాభ్యసన సామాగ్రిని అభివృద్ధి చేయడానికి ఏర్పాటు చేసిన కమిటీ చేసిన కృషిని NCERT అభినందిస్తుంది. ఈ పనిని సకాలంలో మరియు ప్రశంసనీయమైన రీతిలో పూర్తి చేసినందుకు ఈ కమిటీ ఛైర్‌పర్సన్ ప్రొఫెసర్ శశికళ వంజరి మరియు ఇతర సభ్యులందరికీ ధన్యవాదాలు. దీన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో తమ సహాయాన్ని ఉదారంగా అందించిన అన్ని సంస్థలకు కూడా నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అమూల్యమైన సూచనలను సలహాలను అందించిన జాతీయ స్టీరింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ డాక్టర్ కె. కస్తూరిరంగన్ మరియు మాండేట్ గ్రూప్ ఛైర్‌పర్సన్ ప్రొఫెసర్ మంజుల్ భార్గవ మరియు ఇతర సభ్యులు, రివ్యూ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు.

భారతదేశంలో పాఠశాల విద్యను సంస్కరించడానికి మరియు దానిని అభివృద్ధి చేసే అన్ని బోధనాభ్యాస వనరుల నాణ్యతను నిరంతరం మెరుగుపరచడానికి కట్టుబడి ఉన్న సంస్థగా, NCERT ఈ పాఠ్యపుస్తకాన్ని మరింత మెరుగుపరచడానికి దాని వాటాదారులందరి నుండి క్లిష్టమైన వ్యాఖ్యలు మరియు సూచనల కోసం ఎదురుచూస్తోంది.

ప్రొఫెసర్ దినేష్ ప్రసాద్ సక్లానీ
సంచాలకులు
జాతీయ విద్యా పరిశోధన మరియు శిక్షణ సంస్థ

27 జనవరి 2023
న్యూఢిల్లీ

ఈ పుస్తకం గురించి

© NCERT not to be republished

© NCERT
not to be republished

# ఈ పుస్తకం గురించి

జాతీయ విద్యా విధానం 2020, ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యా శాస్త్రంపై దృష్టి సారించే పిల్లల ప్రారంభ అభివృద్ధి వయస్సులో (3–8 సంవత్సరాలు) అభ్యాసానికి బలమైన పునాదిని అభివృద్ధి చేయడం యొక్క ప్రాముఖ్యతను గుర్తించింది. పిల్లల సమగ్ర అభివృద్ధికి సంబంధించి ఈ జాతీయ విద్యా విధాన దృక్పథాన్ని దృష్టిలో ఉంచుకుని, శారీరక, సామాజిక-భావోద్వేగ-నైతిక, అభిజ్ఞా, భాష మరియు అక్షరాస్యత, సౌందర్య మరియు సాంస్కృతిక మరియు సానుకూల అభ్యసన వంటి అభివృద్ధి క్షేత్రాలకు అనుగుణంగా పాఠ్య లక్ష్యాలు, సామర్థ్యాలు మరియు అభ్యసన ఫలితాలను సిఫార్సు చేసింది. దీనికి కొనసాగింపుగా, NCERT చే అభివృద్ధి చేయబడిన పునాది దశ (Foundational Stage)కు సంబంధించిన సిలబస్‌లో గణితం మరియు సంఖ్యాశాస్త్రం కాగ్నిటివ్ డొమైన్ లోఉన్నాయి. ఇది పాఠ్యపుస్తకాలతో సహా గణితానికి సంబంధించిన బోధనాభ్యసన సామగ్రిని అభివృద్ధి చేస్తున్నప్పుడు అన్ని ఇతర డొమైన్‌ల ఏకీకరణపై కూడా నొక్కి చెబుతుంది.

NEP 2020, NCF-FS మరియు పునాది దశ (Foundational Stage)కు సంబంధించిన పాఠ్యప్రణాళికల సిఫార్సులను దృష్టిలో ఉంచుకుని 1వ తరగతికి సంబంధించిన ప్రస్తుత గణిత పాఠ్యపుస్తకం 'ఆనందకరమైన గణితం ' రూపొందించబడింది. 1వ తరగతిలో ప్రవేశించే పిల్లలకి బాలవాటిక 1 - 3 రూపంలో (వయస్సు 3–6 సంవత్సరాలు) మూడు సంవత్సరాల పాఠశాల అనుభవం ఉంటుందని భావించినప్పటికీ, మన దేశంలో ఉన్న వైవిధ్యం దృష్ట్యా, 6 సంవత్సరాల వయస్సులో సంఖ్యాశాస్త్రం పరిచయం కావడం కొంతమంది పిల్లలకు మొదటిసారి కావచ్చు. అలాంటి పరిస్థితులను కూడా ఈ పాఠ్యపుస్తకం చూసుకుంటుంది.

ఈ దశలో పిల్లలు స్వేచ్ఛగా ఆడుకోవడం, బొమ్మలు మరియు క్రీడలను ఆనందిస్తారు. అందువల్ల, ప్రాదేశిక అవగాహన, సంఖ్యా భావనలు, గణిత మరియు గణన ఆలోచనలు మొదలైన వివిధ గణిత ఆలోచనలను అభివృద్ధి చేస్తున్నప్పుడు కృత్యాలలో ఆటల కోసం పుష్కలంగా అవకాశాలు చేర్చబడ్డాయి. ఇది మూర్త భావనల నుండి చిత్రసంబంధమైన దానికి సాఫీగా మారడానికి మరియు పరిచయం చేయబడిన ప్రతి కొత్త భావన లేదా సామర్థ్యంను పొందడానికి సహాయపడుతుంది.

1వ తరగతికి సంబంధించిన "ఆనందకరమైన గణితం"లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం అనుభవపూర్వక అభ్యసనం యొక్క లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని తరగతి గది లోపల మరియు వెలుపల నిర్వహించాల్సిన చాలా కృత్యాలు ఉన్నాయి. అన్ని అధ్యాయాలలో, ఆట ఆధారిత కార్యకలాపాల ద్వారా గణిత శాస్త్ర అవగాహన నిర్మించబడింది. పాఠ్యపుస్తకం పిల్లలకు ఎలాంటి

© NCERT not to be republished

ఆనందం లేకుండా బలవంతంగా గణితాన్ని నేర్చుకోమని చెప్పకుండా, వారు ఆడుకుంటూ గణితం నేర్చుకుంటున్నారనే భావనను అందించడానికి ప్రయత్నిస్తుంది.

గణిత శాస్త్ర అభ్యసనం విడిగా కాకుండా భాష అభ్యసనం మరియు వయస్సుకి తగిన శారీరక మరియు మానసిక అభివృద్ధి కూడా పుస్తకంతో అనుసంధానించబడ్డాయి. ఆలోచింపజేసే ప్రశ్నలు, కథలు, పద్యాలు మొదలైనవాటి ద్వారా పిల్లలతో సుహృద్భావ చర్చ ఎలా జరపాలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా తోబుట్టువుల వంటి ఇతర సంబంధితులకు ఈ పుస్తకం సూచనలను అందిస్తుంది.

ఈ దశలో పదాలను చదవడానికి పిల్లలలో ఉన్న వివిధ రకాలైన సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకుని స్వీయ వివరణాత్మక మరియు సందర్భోచిత దృష్టాంతాల ద్వారా వివిధ గణిత భావనలు అందించబడ్డాయి. అంతేకాకుండా, ఇటువంటి చిత్రాలు/దృష్టాంతాలు పిల్లలకు వారి దృశ్యమానత మరియు పఠన గ్రహణశక్తిని పెంపొందించడంలో కూడా సహాయపడతాయి.

పిల్లలు చిత్రాలను గీయడానికి, వాటికి రంగులు వేయడానికి మరియు సముచితంగా వ్రాయడానికి అవకాశాలతో ఈ పుస్తకం పాఠ్య మరియు కృత్య పుస్తకంగా రూపొందించబడింది. పిల్లల ఆలోచనా విధానాన్ని మౌఖికంగా వ్యక్తీకరించడంలో సహాయపడటానికి ముఖాముఖి చర్చలు అన్ని అధ్యాయాలలో చేర్చబడ్డాయి. ఇది సుహృద్భావ వాతావరణంలో అభ్యసనాన్ని నిరంతరం అంచనా వేయడానికి ఉపాధ్యాయులకు సహాయపడుతుంది. ఆలోచనలను రేకెత్తించే అభ్యసన కార్యక్రమాలు ప్రశ్నలు మరియు కృత్యాల రూపంలో ఇవ్వబడ్డాయి. పిల్లల మరింత నైపుణ్య సాధన లక్ష్యం కోసం ఉపాధ్యాయులు లేదా తల్లిదండ్రులు ఇలాంటి మరిన్ని ప్రశ్నలను అభివృద్ధి చేస్తారని కూడా భావిస్తున్నాము. 1వ తరగతి పిల్లలు గణితాన్ని ఆనందంగా నేర్చుకునేలా తయారు చేసిన ఈ పాఠ్యపుస్తకం యొక్క వినూత్న ఉపయోగం ఇప్పుడు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల చేతుల్లో ఉంది.

తార్కిక ఆలోచన, విశ్లేషణాత్మక నైపుణ్యాలు, గణిత సమాచార నైపుణ్యాలు మరియు 21వ శతాబ్దపు నైపుణ్యాలను కృత్యాలు, బహుళ సమాధాన రకం ప్రశ్నలు, అన్వేషణ మరియు చర్చల ద్వారా పెంపొందించడానికి ఈ పుస్తకం ద్వారా మంచి ఆరంభం జరిగింది. విషయావగాహన, విధానపరమైన పటిమ, సానుకూల తార్కికం మరియు గణిత శాస్త్రం పట్ల సానుకూల దృక్పథాన్ని జోడించడం ద్వారా గణితంలో ప్రావీణ్యం వైపు తీసుకుళ్లే విధంగా అధ్యాయాలు ప్రారంభమయ్యాయి.

1 వ తరగతి కోసం ఆనందకరమైన గణితం NCF-FS 2022లో పేర్కొన్న నాలుగు అంశాల ఆధారంగా రూపొందించబడింది. అవి- మౌఖిక గణితం, నైపుణ్యాల బోధన, నైపుణ్య సాధన మరియు గణిత ఆటలు అన్ని అధ్యాయాలలో చేర్చబడ్డాయి. వాటిలో చాలా వరకు సమీకృత పద్ధతిలో ప్రదర్శించబడ్డాయి. ఏదేమైనా, ఈ అధ్యాయాలు గణిత శాస్త్ర అవగాహన మరియు పరిమాణాలు, ఆకారాలు, కొలతల ద్వారా ప్రపంచాన్ని గుర్తించే సామర్థ్యాలను పెంపొందించే పాఠ్యాంశ లక్ష్యం (CG-8)కు మాత్రమే పరిమితం కాకుండా NCF-FS 2022 లో అందించిన అన్ని ఇతర పాఠ్యాంశ లక్ష్యాలకు కూడా సమలేఖనం చేస్తూ సమగ్ర అభివృద్ధికి దారితీసే పాఠ్యప్రణాళికగా రూపొందించబడింది.



© NCERT not to be republished

- **మౌఖిక గణితం:** ఒకటవ అధ్యాయంలో 'అందమైన పిల్లిని వెతుకుదాం!', 'చుక్ చుక్ రైలు వెళ్తుంది!', ఐదవ అధ్యాయంలో 'ఐదుగురు చిన్న పిల్లలు' వంటి గణిత కవితలు మరియు భావనలు, అభ్యాసం, మూల్యాంకనం పరిచయం కోసం 2వ అధ్యాయంలో 'తెలివైన అమ్మమ్మ', 3 వ అధ్యాయం లో 'మామిడి పండు తినడం', 4వ అధ్యాయంలో 'మాయమయ్యే గుండీలు', 5వ అధ్యాయంలో 'తాతతో బయటకు వెళ్లడం', 9వ అధ్యాయంలో 'ఉత్సవం', 10 వ అధ్యాయంలో 'నేను నా రోజును ఎలా గడుపుతాను' మొదలైన చిత్ర కథనాలు చేర్చబడ్డాయి,
- **నైపుణ్యాల బోధన:** అన్ని అధ్యాయాలు పిల్లల ద్వారా ఒంటరిగా, సమూహాలలో లేదా కొంతమంది పెద్దల (తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు తోబుట్టువుల) సహాయంతో చేయగల కృత్యాలను కలిగి ఉన్నాయి. ఇవి ఇతరుల మార్గదర్శకత్వంతో వివిధ నైపుణ్యాలను పెంపొందించుకోవడంలో పిల్లలకు సహాయపడతాయి.
- **నైపుణ్య సాధన:** మనం చేద్దాం, ప్రాజెక్టులు మరియు అభ్యాస ప్రశ్నల రూపంలో అన్ని అధ్యాయాలలో నైపుణ్య సాధన కోసం అవకాశాలున్నాయి.
- **గణిత ఆటలు:** గణిత ఆటలు మరియు కృత్యాలు పుస్తకం అంతటా అన్ని అధ్యాయాలలో అంతర్లీనమైవున్నాయి

పిల్లలలో పర్యావరణం, విలువలు, సానుకూల అలవాట్లు, సాంస్కృతిక మూలాధారం మరియు సమగ్ర దృక్పథాల పట్ల సున్నితత్వాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని పై అధ్యాయాలు అభివృద్ధి చేయబడ్డాయి. బహుభాషా దృక్పథం కూడా పాఠ్య పుస్తకంలో ప్రతిబింబిస్తుంది. భాషా అభివృద్ధిపై దృష్టి సారించే కార్యకలాపాలు కూడా మొత్తం పాఠ్య పుస్తకంలో చేర్చబడ్డాయి. ఇది పిల్లలు ఆనందంగా నేర్చుకోవడానికి ఆసక్తిని రేకెత్తిస్తుంది.

ఇవ్వబడిన ప్రతి అధ్యాయం మరియు కృత్యాల యొక్క లక్ష్యాన్ని ఉపాధ్యాయులు అర్థం చేసుకోవాలి. పునాది దశ కోసం పాఠ్యప్రణాళికలో చేర్చబడిన పాఠ్య లక్ష్యాలు మరియు సామర్థ్యాలతో వాటి అమరికను అర్థం చేసుకోవాలి. తదనుగుణంగా పిల్లల విభిన్న అవసరాలను తీర్చడానికి వివిధ కృత్యాలతో సహ పిల్లల కోసం ఒక అభ్యాస ప్రణాళికను రూపొందించాలి. ఈ అభ్యాస ప్రణాళికలో, ఉపాధ్యాయులు పిల్లలు సాధించిన అభ్యసన ఫలితాలను మరియు అన్ని పాఠ్యాంశ లక్ష్యాల క్రింద గుర్తించబడిన సామర్థ్యాల అభివృద్ధి వైపు వారి గమనాన్ని చురుకుగా గమనించాలి. మన విద్యను నిజమైన అక్షరం మరియు స్ఫూర్తితో తయారు చేయాలనుకుంటే ఉపాధ్యాయులు వివిధ అధ్యాయాలలో అందించబడిన అభ్యసన ఫలితాలు మరియు కృత్యాలతో మ్యాపింగ్ చేయడం అవసరం.

ఈ పాఠ్యపుస్తకంలో ఇవ్వబడిన కార్యకలాపాలు సూచించదగినవి. ఉపాధ్యాయులు వారి స్వంత కృత్యాలను అభివృద్ధి చేయవచ్చు. స్థానిక బొమ్మలు, ఆటలు లేదా పిల్లలు స్వంతంగా తయారుచేసుకున్న బొమ్మలు మరియు మూర్త పదార్థాలతో ప్రయోగాత్మకంగా నేర్చుకోవడం కోసం పిల్లల పరిసరాలలో అందుబాటులో ఉన్న ఇతర పదార్థాలతో ఈ కృత్యాలను తయారుచేయవచ్చు. ఈ దశలో పిల్లలలో సామర్థ్యాల అభివృద్ధి యొక్క దృష్టి మరియు లక్ష్యాన్ని

కోల్పోకుండా ఉపాధ్యాయులు వారి సందర్భం మరియు పరిస్థితులకు అనుగుణంగా కృత్యాలను స్వీకరించడానికి, అవసరమైన మార్పులు చేయడానికి స్వేచ్ఛ ఇవ్వబడింది.

మానసిక సవాలు మరియు ఆలోచన రేకెత్తించే పనిలో నిమగ్నత మెరుగైన గణిత అభ్యాసానికి మరియు విమర్శనకు దారి తీస్తుంది. మెదడుకు మేతలు, పజిల్స్ మరియు పొడుపుకథలను పరిష్కరించడం పిల్లలకు వారి సాధారణ అభ్యసనంతో పాటు కొత్త అవకాశాలను అందిస్తుంది. ఈ పుస్తకంలో వయస్సుకి తగిన చాలా పజిల్స్ ఇవ్వబడ్డాయి. పజిల్‌కు పరిష్కారాలను కనుగొనడంలో పిల్లవాడు కనీసం ఒక వారం పాటు నిమగ్నమై ఉండాలి. కొన్ని సమస్యలకు ఒకటి కంటే ఎక్కువ సరైన సమాధానాలు ఉండవచ్చు. అలాగే ఈ పజిల్స్ పిల్లలకు సంతోషకరమైన అనుభవాలను అందించడానికి ఇవ్వబడ్డాయి. అందువల్ల, ఈ పజిల్‌లను పరిష్కరించడంలో పిల్లలకు మూల్యాంకనం వేయకూడదు.

పుస్తకంలోని అధ్యాయాలకు ఆడియో-వీడియో సహాయాలు, ఇ-కంటెంట్, పుస్తకంలో పొందుపరిచిన క్యూఆర్ కోడ్‌లలో లభించే వనరులు మరియు NCERT అభివృద్ధి చేసిన కిట్‌ల వంటి ఇతర బోధనాభ్యసన వనరులు అనుబంధంగా ఉండాలి.

నేర్చుకోవడంలో ఈ పాఠ్యపుస్తకమే ఏకైక వనరు కాదు. పిల్లలు పర్యావరణాన్ని గమనించడం, తాతయ్యలతో సహా తోటివారితో మరియు పెద్దలతో మాట్లాడటం, వారి ఆసక్తికి సంబంధించిన వస్తువులు తయారుచేయడం, టీవీ చూడటం, చరవాణితో ఆడుకోవడం, బొమ్మలు మరియు ఆటలు, కథలు మరియు పద్యాలు వినడం, ప్రాజెక్టులు చేయడం, సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలను సందర్శించడం మరియు ప్రయాణాలు చేయడం ద్వారా పిల్లలు చాలా ఎక్కువ నేర్చుకుంటారు.కాబట్టి, ఉపాధ్యాయులు లేదా తల్లిదండ్రులుగా మనం పాఠ్యపుస్తకాన్ని దాటి ఈ అభ్యాసానికి విలువనివ్వాలి మరియు ఈ దశ కోసం గుర్తించబడిన సామర్థ్యాలు మరియు పాఠ్యాంశ లక్ష్యాలతో మ్యాప్ చేయడానికి ప్రయత్నించాలి. మన పిల్లల చదువు మన సమిష్టి బాధ్యతగా భావించాలి.

# అభివృద్ధి బృందం

**సలహాదారు**

దినేష్ ప్రసాద్ సక్లానీ, డైరెక్టర్, NCERT, న్యూఢిల్లీ

**మార్గదర్శకత్వం**

శశికళ వంజరి, ప్రొఫెసర్ (రిటైర్డ్.) మరియు మాజీ ఉపకులపతి, SNDT మహిళా విశ్వవిద్యాలయం, ముంబై ( చైర్ పర్సన్, పాఠ్యప్రణాళిక మరియు బోధనాభ్యసన వనరుల అభివృద్ధి కమిటీ)

సునీతి సన్వాల్, ప్రొఫెసర్ మరియు హెడ్, ప్రాథమిక విద్యా విభాగం, NCERT, న్యూ ఢిల్లీ (మెంబర్ కన్వీనర్, పాఠ్యప్రణాళిక మరియు బోధనాభ్యసన వనరుల అభివృద్ధి కమిటీ)

**సహకారులు**

ఆస్థా భయానా, ప్రాథమిక ఉపాధ్యాయురాలు, MRG పాఠశాల, న్యూఢిల్లీ

అనూప్ కుమార్ రాజ్‌పుత్, ప్రొఫెసర్, DEE మరియు హెడ్, ప్రచురణ విభాగం, NCERT,న్యూఢిల్లీ

అశుతోష్ కేదార్నాథ్ వజల్వార్, ప్రొఫెసర్, DESM, NCERT, న్యూఢిల్లీ

గరిమా పాండే, ప్రాథమిక ఉపాధ్యాయురాలు, MCD పాఠశాల, న్యూఢిల్లీ

గుంజన్ ఖురానా, రీసెర్చ్ స్కాలర్, జామియా మిలియా ఇస్లామియా, న్యూఢిల్లీ

ముకుంద్ కుమార్ ఝా, కన్సల్టెంట్, DEE, NCERT, న్యూఢిల్లీ

నిషా నేగి సింగ్, సీనియర్ కన్సల్టెంట్, DEE, NCERT, న్యూఢిల్లీ

ఎన్ పార్వతి భట్, టెక్నికల్ అసిస్టెంట్, DSERT, బెంగళూరు

పద్మప్రియ షిరాలీ, ప్రిన్సిపాల్, సహ్యాద్రి స్కూల్, పూణే

రీతు గిరి, అసిస్టెంట్ టీచర్, డైరెక్టరేట్ ఆఫ్ ఎడ్యుకేషన్, ఢిల్లీ

సప్నా అరోరా, TGT, డైరెక్టరేట్ ఆఫ్ ఎడ్యుకేషన్, ఢిల్లీ

**సమీక్షకులు**

దివ్యాన్షు దవే, వీసీ (ఇన్‌చార్జ్), చిల్డ్రన్స్ యూనివర్శిటీ, గాంధీనగర్

గజానన్ లోండే, డైరెక్టర్, సంవిత్ రీసెర్చ్ ఫౌండేషన్, బెంగళూరు

మంజుల్ భార్గవ, జాతీయ స్టీరింగ్ కమిటీ సభ్యుడు మరియు మాండేట్ గ్రూప్ చైర్‌పర్సన్

సందీప్ దివాకర్, విషయ నిపుణుడు, అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్

శ్రీధర్ శ్రీవాస్తవ, ప్రొఫెసర్ మరియు జాయింట్ డైరెక్టర్, NCERT, న్యూఢిల్లీ

**అకడమిక్ కోఆర్డినేటర్**

అనూప్ కుమార్ రాజ్‌పుత్, ప్రొఫెసర్, DEE మరియు హెడ్, ప్రచురణ విభాగం, NCERT, న్యూఢిల్లీ

© NCERT not to be republished

# కృతజ్ఞతలు

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్ (NCERT), SD పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ అనితా శర్మ; హిమానీ డెమ్, అసిస్టెంట్ ప్రొఫెసర్, రాజధాని కళాశాల, ఢిల్లీ విశ్వవిద్యాలయం; మనీష్ జైన్, ప్రొఫెసర్, IIT గాంధీ నగర్; పంకజ్ తివారీ, జన్ శిక్షక్, MLB పాఠశాల, సియోని, మధ్యప్రదేశ్; ప్రీతి హెగ్డే, అసిస్టెంట్ టీచర్, KPS, హెగ్గనహళ్ళి, బెంగళూరు; పుష్ప ఒల్యాన్, SRA, DEE, NCERT; రాబిన్ ఛెత్రి, డైరెక్టర్, SCERT, సిక్కిం; రాకేష్ భాటియా, విషయ నిపుణులు, HBSE, హర్యానా; రేమోన్ హుడా, JPF, DEE, NCERT; సారా రఫత్ ఖాన్, JPF, DEE, NCERT; తేజల్ అహుజా, JPF, DEE, NCERT; మరియు వీణా హెచ్ ఆర్, టీచర్ ఎడ్యుకేటర్, సంవిత్ రీసెర్చ్ ఫౌండేషన్, బెంగళూరు, పుస్తక అభివృద్ధి కార్యశాలల్లో అర్థవంతమైన చర్చల్లో పాల్గొన్నందుకు మీ విలువైన సహకారాన్ని గుర్తిస్తుంది.

ఈ పాఠ్యపుస్తకం యొక్క చిత్రాలు, డిజైన్ మరియు లేఅవుట్ చేసిన కళాకారుడు సంతోష్ మిశ్రా , ఏఐ మార్క్స్, ఢిల్లీ చేసిన కృషిని కౌన్సిల్ అభినందిస్తుంది. NCERT DTP ఆపరేటర్లు-అరుణ్ వర్మ, DESM, కనికా వాలేచా, DEE, రోహిత్ కుమార్, DEE మరియు రాకేష్ అగర్వాల్, అసిస్టెంట్, DEE, NCERT యొక్క సహకారాన్ని కృతజ్ఞతలు తెలియజేస్తుంది.

ఈ పాఠ్యపుస్తకాన్ని సవరించిన ఎన్‌సిఇఆర్‌టి ప్రచురణ విభాగం ఎడిటర్ (కాంట్రాక్ట్) ఇల్మా నాసిర్ చేసిన కృషి అభినందనీయం. DTP సెల్ ఇన్‌ఛార్జ్ పవన్ కుమార్ బారియార్ మరియు NCERT ప్రచురణ విభాగం కాపీ హోల్డర్ సంజీవ్ కుమార్‌లకు కూడా కౌన్సిల్ కృతజ్ఞతలు తెలుపుతుంది.

© NCERT not to be republished

# విషయాలు


ముందుమాట *iii*

పుస్తకం గురించి *vii*

1. అందమైన పిల్లిని వెతుకుదాం! (పూర్వ సంఖ్య భావనలు) 1
2. పొడవైనది అంటే ఏమిటి? గుండ్రంగా అంటే ఏమిటి? (ఆకారాలు) 10
3. మామిడి విందు (1 నుండి 9 వరకుసంఖ్యలు) 18
4. 10 ని తయారుచేయడం (సంఖ్యలు 10 నుండి 20) 33
5. ఎన్ని? (ఏక అంకెల సంఖ్యల కూడిక మరియు తీసివేత) 48
6. కూరగాయల పొలం (20 వరకు కూడిక మరియు తీసివేత) 64
7. లీనా యొక్క కుటుంబం (కొలత) 72
8. సంఖ్యలతో వినోదం (సంఖ్యలు 21 నుండి 99 వరకు) 84
9. ఉత్సవం (నమూనాలు) 98
10. నేను నా రోజును ఎలా గడపగలను? (సమయం) 105
11. ఎన్ని సార్లు? (గుణకారం) 111
12. మనం ఎంత ఖర్చు చేయగలం? (డబ్బు) 115
13. చాలా ఆట బొమ్మలు (డేటా హ్యాండ్లింగ్) 120

పజిల్స్ 122


© NCERT not to be republished

MANODARPAN
Empowering Minds, Enriching Lives
An Initiative of the Ministry of Education

***If you are stressed, anxious, worried, sad or confused about ....***

**Studies and Exams**

**Personal Relationships**

**Career Concerns**

**Peer Pressure**

**Seek Support of Counsellors**




**National Toll-free Counselling Tele-Helpline**
**8am to 8pm**
**All days of the week**

## MANODARPAN

Psychosocial Support for Mental Health & Well-being of Students during the COVID-19 Outbreak and beyond
(An initiative by Ministry of Education, Government of India, as part of Atma Nirbhar Bharat Abhiyan)

**www.https://manodarpan.education.gov.in**

© NCERT not to be republished

# 1 అందమైన పిల్లిని వెతుకుదాం !

0124CH01



## మనం పాడుదాం

వెతుకుతున్నాను, వెతుకుతున్నాను, వెతుకుతున్నాను
నా అందమైన పిల్లి కోసం వెతుకుతున్నాను!



నువ్వు కిటికీ
**షెడ్డులో**
కూర్చున్నావా ?



నా మంచం **కింద** పడుకున్నావా?

నా అందమైన పిల్లి ఎక్కడ ఉన్నావు?



వెతుకుతున్నాను, వెతుకుతున్నాను,
వెతుకుతున్నాను
నా అందమైన పిల్లి కోసం
వెతుకుతున్నాను!
నువ్వు బ్యాక్‌ప్యాక్ **లోపల**
ఉన్నావా?



నువ్వు ఎర్ర బీరువా **వెలుపల**
ఉన్నావా?
నా అందమైన పిల్లి ఎక్కడ
ఉన్నావు?



© NCERT not to be republished

రా, రా, రా
నా అందమైన పిల్లి, నా దగ్గరకు రా!
నువ్వు నా కూజా **దిగువన** గీకడం చూశాను.
నువ్వు నా కారు **పైన** ఆడుకోవడం చూశాను.
నా దగ్గరకు రా,
నా అందమైన పిల్లి!







రా, రా, రా
నా అందమైన పిల్లి నా దగ్గరకు రా!
నువ్వు టోపీ **పైకి** ఎగరడం చూశాను.

నువ్వు చాప **కింద** దాక్కోవడం చూశాను
ఇదిగో వచ్చింది నా అందమైన పిల్లి!

పద్యం బిగ్గరగా చదవండి. పిల్లలను పఠించమని మరియు అభినయించమని చెప్పండి. పిల్లలు చిత్రాలను చూసి వాటి గురించి చెప్పడం మరియు పైన, క్రింద, లోపల మొదలైన వాటి గురించి తరగతితో చర్చించగలరు. వారి చుట్టూ పరిసరాలలో చూసే పిల్లులు, కుక్కలు, ఆవులు మొదలైన జంతువుల గురించి మాట్లాడమని వారిని ప్రోత్సహించండి.



© NCERT not to be republished

పద్యం లోని చిత్రాలను చూడండి మరియు సరైన పదానికి చుట్టూ వలయం గీయండి.

ఎ. ఎరుపు బంతి మంచం పైన / కింద / మంచంపై ఉంది.
బి. పిల్లి కారు **లోపల / బయట / కారుపై** ఉంది.
సి. మనిషి చెట్టు **కింద / లోపల / పైన** పడుకుని ఉన్నాడు.
డి. ఆవు ఇంటి లోపల/పైన/బయట ఉంది.

## ఆలోచించి సమాధానం చెప్పండి

ఎ. మీరు మీ బూట్లు ఎక్కడ ఉంచుతారు? గది లోపల/బయట.
బి. మీరు చెత్తను ఎక్కడ పారవేస్తారు? చెత్తబుట్ట లోపల/బయట.

## మనం ఆడుకుందాం — వస్తువులను కనుగొనండి

పిల్లలు తాము 2 జట్లుగా విడిపోవాలి. ఒక జట్టు చాక్ పీస్, **ఎరుపు** బంతి మరియు ఇతర వస్తువులను దాచిపెట్టి, వాటిని కనుగొనమని ఇంకో జట్టుని అడుగుతుంది. పిల్లలు వస్తువులను కనుగొనడానికి లోపల/బయటి, దూరం/సమీప, పైన/క్రింద మొదలైన స్థాన పదాలను ఉపయోగించి మౌఖిక సూచనలను ఇవ్వగలరు.

ఉదాహరణకి:

- బోర్డు **దగ్గర** మరియు బల్ల **కింద** దాగి ఉన్న తెల్లటి వస్తువు కోసం వెతకండి.
- తరగతి గది **వెలుపల** మరియు చెట్టు **క్రింద** ఉన్న ఎరుపు రంగు వస్తువు కోసం వెతకండి.



© NCERT not to be republished



## మనం ఆడుకుందాం -బంతిని విసురు!

ప్రతి పిల్లవాడు బుట్టలోకి బంతిని గురిపెట్టి విసరాలి.
బంతి బుట్ట లోపల పడితే , ఇతర పిల్లలు **లోపల** (IN) అని మరియు అది బుట్ట బయట పడినప్పుడు, వారు **బయట** (OUT) అని చెప్పాలి.



## మనం చేద్దాం

ఎ. లోపల ఉన్న వస్తువులను టిక్ ✓ చేయండి.





పిల్లల వ్యక్తిగత సామర్థ్యాలతో సంబంధం లేకుండా అందరూ నిమగ్నమైయ్యేలా కృత్యాలను నిర్వహించాలి. ఉదాహరణకు, ఒక గజ్జెను బంతికి జతచేయవచ్చు మరియు బంతి బుట్టలో లేదా వెలుపల పడినపుడు నిర్దిష్ట ధ్వనిని పొందడానికి బుట్ట లోపలి ఉపరితలం వెలుపల ఉపరితలం వేరుగా వేరుగా ఉండేలా చేయాలి.





© NCERT not to be republished

బి. బయట ఉన్న వస్తువులను టిక్ ✓ చేయండి.





సి. చిత్రాన్ని చూసి, సరైన పదాలను టిక్ ✓ చేయండి.

i. ఒక అబ్బాయి చెట్టు మీద/క్రింద కూర్చున్నాడు.

ii. పక్షులు చెట్టు మీద/క్రింద ఉన్నాయి.



డి. ముక్కు క్రింద చిరునవ్వు మరియు కళ్ళ పైన కనుబొమ్మలను గీయండి.



not to be republished
NCERT

ఇ. *తిరంగ* అని కూడా పిలువబడే మన జాతీయ జెండాను చూడండి. ఎన్ని రంగులు ఉన్నాయి?

సరైన ఆప్షన్‌ను టిక్ ✓ చేయండి.

i. తిరంగ పైభాగంలో ఏ **రంగు** ఉంటుంది?

**తెలుపు/కాషాయ/ఆకుపచ్చ**

ii. *తిరంగా*పై తెలుపు రంగు క్రింద ఏ **రంగు** ఉంటుంది?

**గులాబీ/కాషాయ/ఆకుపచ్చ**

iii. తిరంగాపై ఆకుపచ్చ రంగు పైన ఏ రంగు ఉంటుంది?

**తెలుపు/కాషాయ/పసుపు**

iv. తిరంగపై అశోక చక్రం ఎక్కడ ఉంది?

**ఒక మూలలో/మధ్యలో/ఒకవైపు**



© NCERT not to be republished

జాతీయ జెండాను ఎప్పుడు, ఎక్కడ మరియు ఎందుకు ఎగురవేస్తామో పిల్లలతో చర్చించండి. జాతీయ వేడుకల గురించి పిల్లలు తమ భావాలను వ్యక్తపరిచేలా చుడండి. పిల్లలను వారి స్వంత జెండాను తయారు చేయమని మరియు జెండాకు ఎదురుగా నిలబడి జాతీయ గీతాన్ని పాడమని చెప్పండి.



# చుక్ చుక్ రైలు వెళ్తుంది!

చుక్ చుక్ ! చుక్ చుక్ !
అంటూ మా రైలు వెళ్తోంది.
కొండల మీదుగా మరియు మైదానాల వరకు.
చుక్ చుక్ ! చుక్ చుక్ !
మా రైలు వెళ్తోంది.
నా బోగీకి **ముందు** బోగీలు,
నా బోగీ **తర్వాత** బోగీలు,
గొలుసుగా మారుతుంది,
నదుల మీదుగా మరియు వర్షంలో.
చుక్ చుక్ ! చుక్ చుక్ !
అంటూ మా రైలు వెళ్తోంది.





ఎ. ఇంజిన్ **తర్వాత** ఎన్ని బోగీలు ఉన్నాయి?

బి. ఎర్ర బోగీకి **ముందు** ఎన్ని బోగీలు ఉన్నాయి?

సి. ఎరుపు బోగీ **తర్వాత** బోగీల్లో నారింజ రంగును పూరించండి.

డి. ఎరుపు బోగీ కంటే **ముందు** బోగీలలో నీలం రంగును పూరించండి.

పిల్లల రైలు ప్రయాణ అనుభవాలను తెలపమని అడగండి. ఎప్పుడూ రైలులో ప్రయాణించని పిల్లలు ప్రయాణం గురించి ప్రశ్నలు అడగవచ్చు. 'రైలు అంటే ఏమిటి' అనే అంశంపై చర్చ జరగనివ్వండి. కాగితంపై రైలును గీయమని వారిని అడగండి లేదా వారు ఉపయోగించిన పెట్టెలు లేదా డబ్బాలు వంటి వ్యర్థ పదార్థాలను ఉపయోగించి రైలును తయారు చేయమని చెప్పండి.





## మనం ఆడుకుందాం

పిల్లలు ఒకరి భుజాలను మరొకరు పట్టుకుని రైలు ఆటను ఆడుతూ, పాటని పాడతారు. రైలులో ప్రతి వారు తమ ముందు మరియు తమ తరువాత ఎవరో చెబుతారు.




సువాలీ మరియు రోహిత్ కొన్ని వస్తువుల సమూహాలను తయారు చేస్తున్నారు.




విత్తనాలు, ఆకులు, పూసలు మొదలైన వస్తువులను క్రమబద్ధీకరించే ఇలాంటి కృత్యాలను పిల్లలను చేయనివ్వండి.





© NCERT not to be republished

## మనం చేద్దాం

సువాలీ గుండీలన్నింటినీ మూడు సమూహాలుగా ఉంచారు.



సువాలీ ఎందుకు అటువంటి సమూహాలను ఏర్పరుస్తాడు?

ఈ బటన్‌లను గీయడం ద్వారా వాటిని ఇతర మార్గాల్లో క్రమబద్ధీకరించడానికి సువాలీకి సహాయం చేయండి.

© NCERT not to be republished

## ప్రాజెక్టు పని

తరగతి గది యొక్క అల్మారాను సర్దమని పిల్లలకు చెప్పండి. దిగువ అరలో రెండు వస్తువులు, పైన అరలో ఒక వస్తువు, మొదలైన స్థాన పదజాలాన్ని ఉపయోగిస్తూ వస్తువులను సర్దమని చెప్పండి.

# 2 పొడవైనది అంటే ఏమిటి? గుండ్రంగా అంటే ఏమిటి?

0124CH02



## చుట్టూ చూడు!

పిల్లలందరినీ వృత్తాకారంలో కూర్చోమని విద్యా అక్క  కోరింది.




not to be republished

తరగతిలో ఈ ఆట  ఆడమని పిల్లలను అడగండి. పిల్లలు రెండు వస్తువులకు పేరు పెట్టనివ్వండి - ఒకటి పొడవు మరియు ఒక గుండ్రం. ప్రతిసారీ, వారు అంతకు ముందు వచ్చిన వస్తువు కాకుండా కొత్త వస్తువు పేరు చెప్పాలి. పొడవాటి వస్తువుల కోసం, పిల్లలు పొడవు , వెడల్పులను  దృష్టిలో ఉంచుకొని చెప్పవచ్చు. ఉదాహరణకు, కొందరు టంబ్లర్ పొడవుగా ఉంటుందని చెప్పవచ్చు, అయితే మరికొంత మంది అది గుండ్రంగా ఉందని చెప్పవచ్చు. ఇద్దరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం అవసరం. పిల్లలు అలా చెప్పడంలో వారి తర్కాన్ని వివరించనివ్వండి.



## ఆలోచించి,చేయండి

ఎ. గుండ్రని వస్తువులను లోపల మరియు ◯ పొడవైన వస్తువులను లోపల గీయండి ▭.






© NCERT not to be republished

బి. ఆకారంలో సారూప్యమైన వస్తువులను సరిపోల్చండి.



సి. బంతిని పోలి ఉండే ఆకారాన్ని టిక్ ✓ చేయండి  .




© NCERT not to be republished

డి. టోపీని పోలి ఉండే ఆకారాన్ని టిక్ ✓ చేయండి .



ఇ. గ్లాసును పోలి ఉండే ఆకారాన్ని టిక్ ✓ చేయండి .



ఎఫ్. అగ్గిపెట్టెని పోలి ఉండే ఆకారాన్ని టిక్ ✓ చేయండి. .






## మనం చేద్దాం

మీ పరిసరాల్లోని విభిన్న వస్తువులను ఉపయోగించి ఇల్లు, బొమ్మ, టవర్, రోబోట్, బస్సు లేదా మీకు నచ్చిన ఏదైనా దానిని తయారు చేయండి. మీరు నోట్‌బుక్‌లు, పుస్తకాలు, పెన్సిల్ బాక్స్, నీళ్ల సీసా, వ్యర్థాలు లేదా పాత పెట్టెలు, పుట్టినరోజు టోపీలు, గరాటులు మొదలైనవాటిని కూడా ఉపయోగించవచ్చు.

పిల్లలను నాలుగు సమూహాలుగా విభజించండి. ప్రతి సమూహానికి ఒక ఆకారాన్ని ఇవ్వండి మరియు ఆ ఆకృతికి సమానమైన రెండు వేర్వేరు ఉపయోగించిన లేదా వ్యర్థ వస్తువులను తీసుకురావాలని పిల్లలకు చెప్పండి. తరగతి గదిలో సేకరించిన అన్ని వస్తువులను ప్రదర్శించండి మరియు పిల్లలు వారి వస్తువులను ఎందుకు ఎంచుకున్నారనే కారణాన్ని చెప్పమనండి.





© NCERT not to be republished





# తెలివైన అమ్మమ్మ

ఒకసారి ఒక చిన్న గొర్రె పిల్ల
తన అమ్మమ్మను కలవడానికి
వెళుతోంది.

ఒక తోడేలు గొర్రెపిల్లను చూసి
ఆమెను పట్టుకోవాలనుకుంది.




తోడేలు గురించి గొర్రెపిల్ల తన అమ్మమ్మకు చెప్పింది.

అమ్మమ్మకు ఒక ఆలోచన వచ్చింది. గొర్రెపిల్లను ఒక ఢోలక్‌లో ఉంచి దొర్లించుకుంటూ గొర్రెపిల్ల ఇంటికి తిరిగి పంపింది.



కథను బిగ్గరగా చదువుతూ దానిని అనుసరించుమని పిల్లలను అడగండి.



© NCERT not to be republished

ఢోలక్ చాలా వేగంగా దొర్లింది దానితో తోడేలు దాని వెనుక పరుగెత్తడం ప్రారంభించింది.



తోడేలు గొర్రెపిల్లను పట్టుకోలేకపోయింది దానితో అది సురక్షితంగా ఇంటికి చేరుకుంది.






ఢోలక్ ఎలా దొర్లగలిగిందో కారణాలు చెప్పనివ్వండి. అడవి నుండి గొర్రె ఇంటి వరకు దాని ఆకారం మరియు మార్గం యొక్క ఏటవాలు ఉపరితలం గురించి చర్చించండి.



not to be republished

## మనం జారుదాం

కింద చూపిన విధంగా పిల్లలు క్యారమ్ ఆడుతున్నారు.. మీరు కూడా ఆట ఆడవచ్చు. మూలలకు చేరుకోవడానికి స్ట్రైకర్ ఎలా జారుతుందో గమనించండి.




A. ఎ. క్రింది చిత్రంలో ఇచ్చిన వస్తువులలో ◯ దొర్లే వస్తువుల కోసం 'R' మరియు జారే వస్తువుల కోసం 'S' అని వ్రాయండి.




బి. మీ పరిసరాల నుండి విభిన్న వస్తువులను సేకరించి, అవి దొర్లుతాయా లేదా జారితాయా గమనించండి.

సి. మీరు దొర్లగలిగే మరియు జారగలిగే వస్తువులను గమనించారా? అవును అయితే, వాటి గురించి తరగతిలో చర్చించండి.

పిల్లలను వారి ఇల్లు లేదా పాఠశాలలో దొర్లగల మరియు జారగల వివిధ వస్తువుల గురించి చెప్పమని అడగండి. సాధారణ ఉపరితలంపై దొర్లడానికి లేదా జారడానికి వస్తువుల యొక్క ఏ లక్షణాలు సహాయపడతాయో కూడా చర్చించండి.





## ఆలోచించండి మరియు చేయండి

కింది వస్తువులు దొర్లుతాయా, జారుతాయా లేదా రెండూ చేస్తాయో కనుగొనండి. ✓ లేదా X ఉంచండి

| వస్తువు | దొర్లుతుంది | జారుతుంది | దొర్లుతుంది మరియు జారుతుంది |
|---|---|---|---|
|  | | | |
|  | | | |
|  | | | |
|  | | | |
|  | | | |
|  | | | |
|  | | | |
|  | | | |

© NCERT not to be republished



## ప్రాజెక్టు పని

ఎ. బూట్ల పెట్టెలు, ఖాళీ ఆహార పెట్టెలు, పండ్ల పెట్టెలు మొదలైన కార్డ్ బోర్డ్ పెట్టెలను సేకరించండి. పెట్టె ముందు భాగంలో కట్ చేసి కళ్ళు, నోరు మరియు ముక్కును గీయండి. మీ తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయుల సహాయంతో ఒక తోలుబొమ్మను తయారు చేసి దానితో ఆడుకోండి. మీకు ఇష్టమైన కథల నుండి తోలుబొమ్మలను తయారు చేయండి మరియు మీ తరగతి గదిలో తోలుబొమ్మలాటను ప్రదర్శించండి.

బి. వివిధ వస్తువులతో టవర్లను తయారు చేయండి. ఏ ఆకారం గల వస్తువులతో ఎత్తైన మరియు స్థిరమైన టవర్‌లను తయారు చేయవచ్చో కనుగొనండి.

సి. బంక మట్టిని ఉపయోగించి వివిధ ఆకారాలు మరియు వస్తువులను తయారుచేయండి.

# 3

# మామిడి విందు



QRickit

0124CH03

## మనం చదువుదాం




© NCERT not to be republished













## మనం మాట్లాడుకుందాం

ఎ. చిత్రంలో ఉన్న పక్షులను గుర్తించండి.

బి. ప్రారంభంలో ఎన్ని జంతువులు లేదా పక్షులు మామిడిని తింటున్నాయి?

సి. ప్రతిసారీ ఎన్ని జంతువులు లేదా పక్షులు చేరాయి?

డి. 1 కంటే 1 ఎక్కువ, 2 కంటే 1 ఎక్కువ... 9 వరకు ఏమిటి?

ఇ. చివరికి ఎన్ని జంతువులు మరియు పక్షులు మామిడిని తిన్నాయి?

జంతువులు చేరినప్పుడు సంఖ్యలను లెక్కించడం గురించి మాట్లాడండి. పిల్లలందరూ వేర్వేరు జంతువులు లేదా పక్షుల పాత్రను పోషించేలా ఒక కథను రూపొందించండి. అవి చేసే శబ్దాలు చేయండి. వివిధ పక్షులు, జంతువులు అవి చేసే శబ్దాలు మరియు వాటి ఆవాసాల గురించి చర్చించండి.



© NCERT not to be published

పక్షుల సంఖ్యను వేళ్ల సంఖ్యతో సరిపోల్చండి.

















© NCERT not to be republished

**వేళ్లను సరైన చుక్కల సంఖ్యతో సరిపోల్చండి (మీ కోసం ఉదాహరణగా ఒకటి చేయబడింది).**





## మనం ఆడుకుందాం - వేళ్లతో మైమ్



మీ స్నేహితుడికి మీ 3 చేతి వేళ్లను చూపించు. మీ స్నేహితున్ని తన 3 చేతి వేళ్లు వేరే అమరికలో చూపించమనాలి. అదేవిధంగా, మీరు ఇతర సంఖ్యల కోసం ఆడవచ్చు.

ఒక చేతిని ఉపయోగించి 4 వేళ్లను చూపించే వివిధ అమరికలు ఏమిటి?

© NCERT not to be republished

## బయట ఆడుకుందాం





పిల్లలు చేతులు పట్టుకుని పాటలు పాడుతూ వలయంలో తిరగాలి. ఒక పిల్లవాడు చప్పట్లు కొడుతూ నాలుగు అంటే, పిల్లలందరూ చేతులు పట్టుకుని నలుగురితో కూడిన సమూహాలుగా తయారుకావాలి. మిగిలిన పిల్లలు ప్రతి సమూహంలోని పిల్లల సంఖ్యను లెక్కించాలి. అదేవిధంగా, పిల్లలు 9 వరకు వివిధ సంఖ్యలను చెబుతూ ఈ ఆటను కొనసాగించాలి.

© NCERT not to be republished

## నా డ్రాయింగ్ డే

ఏక్తా దివస్' (అక్టోబర్ 31) సందర్భంగా పిల్లల కోసం చిత్రలేఖన కార్యక్రమం నిర్వహించాలి. చిత్రంలో చూపిన విధంగా ఒక గీతను గీయడం ద్వారా ప్రతి వారికి వేర్వేరు వస్తువులను కేటాయించండి.



వారి వద్ద తగినంత సామాగ్రి ఉందో లేదో చూడండి వారికి సహాయం చేయండి.

**టిక్ ✓ ఎక్కువ లేదా తక్కువ లేదా సమానంగా.**

| వస్తువులు | పిల్లల సంఖ్య కంటే ఎక్కువ | పిల్లల సంఖ్య కంటే తక్కువ | పిల్లల సంఖ్యతో సమానం |
|---|---|---|---|
|  | | | |
|  | | | |
|  | | | |
|  | | | |
|  | | | |

ఏ వస్తువులు ఎక్కువ లేదా తక్కువ లేదా సమానంగా ఉన్నాయో, వారు ఎలా కనుగొన్నారో పిల్లలతో చర్చించండి. పిల్లలు వస్తువులు లేదా వస్తువుల కంటే ఎక్కువగా ఉన్నప్పుడు సమూహంలో వస్తువులను పంచుకునే అలవాటు గురించి కూడా చర్చించండి. ఏక్తా దివస్ యొక్క ప్రాముఖ్యతను కూడా చర్చించండి.



© NCERT not to be republished



## మనం చేద్దాం

ఎ. ఎక్కువ సంఖ్యలో ఉన్నదానిని టిక్ ✓ చేయండి.





బి. సంఖ్య తక్కువగా ఉన్నదానిని టిక్ ✓ చేయండి.





బి. సంఖ్య తక్కువగా ఉన్నదానిని టిక్ ✓ చేయండి.





## మనం ఆడుకుందాం - వేళ్ల ఆట

ఎ. మీ స్నేహితుడితో ఈ వేళ్ల ఆట ఆడండి. కొన్ని వేళ్లను చూపండి, ఉదాహరణకు నాలుగు వేళ్లు. మీ స్నేహితుడు నాలుగు కంటే తక్కువ వేళ్లను చూపాలి.

బి. మీ స్నేహితుడిని ఆ సంఖ్య కంటే ఎక్కువ, వేరే అమరికలో ఎక్కువ సంఖ్య మరియు వేరే విధంగా తక్కువ సంఖ్యను చూపించమని అడగండి.

© NCERT not to be republished

# సంఖ్యలు 1, 2, 3... వెళ్ళండి!



**చిత్రాలను చూడండి మరియు సూచనలను పాటించండి.**

ఎ. పై చిత్రంలో ఒకటి మాత్రమే ఉన్న వస్తువుల చుట్టూ △ గీయండి మరియు క్రింద 1 వ్రాయండి.

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 ఒకటి | 1 | 1 | 1 | 1 | 1 | | | | | |

బి. పై చిత్రంలో రెండు సంఖ్యలో ఉన్న వస్తువుల చుట్టూ ○ గీయండి మరియు క్రింద 2 వ్రాయండి.

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 2 రెండు | 2 | 2 | 2 | 2 | 2 | | | | | |

సి. పై చిత్రంలో మూడు సంఖ్యలో ఉన్న వస్తువుల చుట్టూ ఒక ▭ గీయండి మరియు క్రింద 3 వ్రాయండి.

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 3 మూడు | 3 | 3 | 3 | 3 | 3 | | | | | |

© NCERT not to be republished



డి. పై చిత్రంలో నాలుగు సంఖ్యలో ఉన్న వస్తువుల చుట్టూ ఒక △ గీయండి మరియు క్రింద 4 వ్రాయండి.




ఇ. పై చిత్రంలో ఐదు సంఖ్యలో ఉన్న వస్తువుల చుట్టూ ఒక ○ గీయండి మరియు క్రింద 5 వ్రాయండి.




ఎఫ్. పై చిత్రంలో ఆరు సంఖ్యలో ఉన్న వస్తువుల చుట్టూ ఒక ▭ గీతను గీయండి మరియు క్రింద 6 వ్రాయండి.




© NCERT not to be republished



జి. పై చిత్రంలో ఏడు సంఖ్యలో ఉన్న వస్తువుల చుట్టూ △ గీయండి మరియు క్రింద 7 వ్రాయండి.




హెచ్. పై చిత్రంలో ఎనిమిది సంఖ్యలో ఉన్న వస్తువుల చుట్టూ ఒక ○ గీయండి మరియు క్రింద 8 వ్రాయండి.




ఐ. పై చిత్రంలో తొమ్మిది సంఖ్యలో ఉన్న వస్తువుల చుట్టూ ఒక ▭ గీయండి మరియు క్రింద 9 వ్రాయండి.




వస్తువులను లెక్కించడం మరియు ఇసుకపై అంకెలు రాయడాన్ని ప్రోత్సహించండి. ఒక విద్యార్థిని మరొక విద్యార్థి వెనుక వీపు పై ఒక సంఖ్యను వ్రాయమని అడగండి. ఏ సంఖ్య వ్రాయబడిందో ఆ విద్యార్థిని ఊహించనివ్వండి. పై చిత్రంలో ఉన్న ప్రతి రాత్రి ఆకాశంలో కనిపించే ఏడు నక్షత్రాల సమూహాన్ని సప్తర్షి లేదా బిగ్ డిప్పర్ అని పిలుస్తారని పిల్లలకు చెప్పండి.

© NCERT not to be republished

## లెక్కించండి మరియు సరిపోల్చండి



3



7



5

## లెక్కించండి మరియు రంగులు వేయండి

ఎ. 8 నక్షత్రాలకు రంగు వేయండి.



బి. 5 పుష్పాలకు రంగు వేయండి.



సి. 6 బంతులకు రంగు వేయండి.



© NCERT not to be republished

## ఒక క్రమంలో సంఖ్యలను చేర్చండి

ఎ. సంఖ్యలు 1 నుండి 9 వరకు క్రమంలో ఒక మార్గాన్ని గీయండి. ఈ మార్గాలు ఒకదానికొకటి దాటకూడదు.

i.




ii.

| | | |
|---|---|---|
| 1 | 3 | 4 |
| 9 | 2 | 5 |
| 8 | 7 | 6 |

iii.

| | | |
|---|---|---|
| 5 | 6 | 7 |
| 4 | 3 | 8 |
| 1 | 2 | 9 |

బి. ఒక కొంటె కోతి నంబర్ కార్డులను కలిపేసింది. వాటిని చిన్న నుండి పెద్ద వరకు సరైన క్రమంలో వ్రాయండి.








© NCERT not to be republished

సి. పిల్లి కృత్య పత్రం అంతా నడిచింది. తప్పిపోయిన సంఖ్యలను వ్రాయండి.

___, 5, 6, ___, 8

___, 2, ___, 4, 5

5, ___, ___, ___, 9

3, ___, ___, 6, ___



## అతిపెద్ద సంఖ్యకు రంగు వేయండి





ఎ. **ఎన్ని** పసుపు పెట్టెలు ఉన్నాయి? లెక్కించి సంఖ్యను వ్రాయండి.




బి. ఇచ్చిన చిత్రంలో ఎన్ని జామూన్‌లు ఉన్నాయి?



సి. చిత్రంలో ఉన్న గొర్రెల సంఖ్యను వ్రాయండి.



© NCERT not to be republished

డి. ఏదైనా 4 పండ్ల చిత్రాలను గీయండి.

ఇ. ఏ రెండు సమూహాలు కలిసి 8 పండ్లను కలిగి ఉంటాయి? వాటి చుట్టు వలయం గీయండి.



ఎఫ్.ఏ రెండు సమూహాలు కలిసి 7 గొడుగులను కలిగి ఉంటాయి? వాటి చుట్టు వలయం గీయండి.



జి. ఏవి తక్కువ సంఖ్యలో ఉన్నాయి? కప్పులు లేదా స్పూన్లు? వాటి చుట్టు వలయం గీయండి.





## ప్రాజెక్టు పని

1 నుండి 9 వరకు వారి స్వంత నంబర్ కార్డులను తయారు చేయమని పిల్లలకు చెప్పండి. వారు వివిధ రంగుల కాగితాలను ఉపయోగించవచ్చు. వారు నంబర్ కార్డులపై సమాన సంఖ్యలో వస్తువులను అంటించవచ్చు లేదా గీయవచ్చు.

© NCERT not to be republished



# 4 10 ని తయారుచేయడం

## డాటీ బగ్ మరియు ఆమె డిజైన్స్

మీరు ఆడబగ్‌ని చూశారా?

ఆమె శరీరంపై చుక్కలు ఉన్నాయి.

మీరు ఎప్పుడైనా ఎన్ని చుక్కల గమనించారా?



ఎ. ప్రతి బగ్‌పై ఉన్న చుక్కల సంఖ్యను వ్రాయండి.









బి. చింతపండు గింజలు, గులకరాళ్లు, బటన్లు, బిందీలు మొదలైన వస్తువులతో కొన్ని చుక్కల డిజైన్లను తయారు చేయండి మరియు ప్రతి అమరికలో చుక్కల సంఖ్యను గుర్తించండి.



© NCERT not to be republished

సి. ఎరుపు బిందీల అమరిక ద్వారా ఏర్పడిన సంఖ్యలను గుర్తించి వ్రాయండి





## మనం ఆడుకుందాం

డి. మీ స్నేహితుడితో ఒక ఆట ఆడండి. పాచికలను దొర్లించండి. పాచికపై ఉన్న చుక్కల సంఖ్యతో సమానమైన చుక్కలున్న గడిలో రంగు నింపండి. మీ స్నేహితుడు నీవు ఒకరి తర్వాత ఒకరు పాచికను దొర్లిస్తూ ఆట ఆడండి.



రంగును ఎంచుకుని, దిగువ గడుల్లో నింపండి.

నా యొక్క రంగు

స్నేహితుడి యొక్క రంగు



ఎక్కువ సంఖ్యలో రంగు గడులు ఉన్న వారు గెలుస్తారు.

పిల్లలు లెక్కించకుండా సంఖ్యలను తక్షణమే గుర్తించడంలో సహాయపడటానికి చుక్కలు మరియు రంగుల ఫ్లాష్ కార్డులను ఉపయోగించండి. దీనిని సబిటైజేషన్ అంటారు. 1 నుండి 9 అంకెల చుక్కల నమూనాలతో అవసరమైన వివిధ డిజైన్‌లు, పరిమాణాలలో మరిన్ని కార్డులను రూపొందించండి.





© NCERT not to be republished

## మాయమయ్యే గుండీలు

గోలా అనే కోతి తనకు ఇష్టమైన నాలుగు బటన్ల చొక్కా ధరించింది. తోటలోకి వెళ్లి చాలా అరటిపండ్లు ఇష్టంగా తిన్నాడు. అప్పుడు ఏమి జరిగిందని మీరు అనుకుంటున్నారు?

చొక్కా గుండీలలో ఒకటి పైకి ఎగిరి దూరంగా పడింది. కానీ అతను అరటిపండ్లను తినకుండా ఉండలేకపోయాడు. అతను అన్ని గుండీలను ఒక్కొక్కటిగా కోల్పోయాడు.



నాలుగు

☐ గుండీలు



మూడు

☐ గుండీలు



రెండు

☐ గుండీలు



ఒకటి

☐ గుండీ



సున్నా

0 గుండీలు

చివర్లో చొక్కాపై మిగిలి ఉన్న బటన్ల సంఖ్యను గురించి చర్చించండి. వారి చుట్టూ సున్నా సంఖ్య ఉన్న వస్తువులను గుర్తించి వాటి పేర్లను చెప్పమని అడగండి. సున్నా కూడా ఒకటి, రెండు మరియు ఇతర సంఖ్యల మాదిరిగానే ఒక సంఖ్య అని పిల్లలకు అర్థమయ్యేలా చేయండి . సమతుల ఆహారం వల్ల కలిగే ప్రయోజనాలు మరియు అతిగా తినడం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి పిల్లలతో చర్చించండి.



© NCERT not to be republished

చెట్టు కొమ్మపై కూర్చున్న పక్షుల సంఖ్యను రాయండి.











## '0' రాయండి

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 0 | 0 | 0 | 0 | 0 | 0 | | | | |
| 0 | 0 | 0 | 0 | 0 | 0 | | | | |



## ఆలోచించి చెప్పండి

ఎ. మీరు రాత్రి పూట ఎన్ని సూర్యులను చూస్తారు?

బి. మీరు మధ్యాహ్నం ఎన్ని చంద్రులను చూస్తారు?



ప్రతిసారీ ఒక వస్తువును తగ్గించడం ద్వారా సున్నా యొక్క ఆలోచనను చూపించడానికి మూర్త వస్తువులను ఉపయోగించండి. తరగతి గదిలో 0 బస్సులు ఉన్నట్లుగా ఏదైనా లేకపోవడం మరియు దాని సంఖ్యను 'సున్నా' అని పిలుస్తారని అర్థం చేయించండి. అలాగే పిల్లలను మొదట్లో 5 నుండి 0 వరకు మరియు తరువాత 9 నుండి 0 వరకు వెనుకకు లెక్కించమని ప్రోత్సహించండి



© NCERT not to be republished

## పదవ పుట్టినరోజు

ఇది ఆస్తా పదవ పుట్టినరోజు. వాళ్ల నాన్న ఆమె కోసం హల్వా తయారు చేశాడు. ఆమె తన స్నేహితులతో పుట్టినరోజు జరుపుకుంటుంది.






నాకు 9 సంవత్సరాలు. మరో 1 సంవత్సరం తర్వాత, నాకు 10 సంవత్సరాలు నిండుతాయి. కాబట్టి, 9 మరియు 1 కలిసి 10 అవుతుంది.



ఆమె తన పుట్టినరోజు ______ సందర్భంగా దీపాలను వెలిగించింది.

వస్తువుల సంఖ్యను లెక్కించండి మరియు వ్రాయండి.



| పూసలు | లడ్డూలు | క్రేయాన్లు | అరటి పండ్లు | ఆకులు |
|---|---|---|---|---|
| | | | | |

© NCERT not to be republished

## 10 జతల సంఖ్య

మన రెండు చేతులతో వేళ్ల ఆట ఆడుకుందాం. ఒక విద్యార్థి కొన్ని వేళ్లను చూపాలి. ఇంకొకరు మడిచిన ఇతర వేళ్లను చూపించాలి.

నమూనాను అనుసరించి ఇచ్చిన పట్టికలో సంఖ్య జతలను వ్రాయండి.

| | | | |
|---|---|---|---|
|  |  | = |  |
| 1 | 9 | = | 10 |
|  |  | = |  |
| | | = | |
|  |  | = |  |
| | | = | |
|  |  | = |  |
| | | = | |
|  |  | = |  |
| | | = | |

© NCERT not to be republished



## మనం కార్డ్ ఆట ఆడుదాం

### నంబర్ కార్డ్‌లు (0 నుండి 10 వరకు సెట్‌లు)

అన్ని కార్డులను మూసి ఉంచాలి. ఒక విద్యార్థి ఒక కార్డును ఎంచుకొని దానిని తెరవాలి. వేరొక విద్యార్థి మరొక కార్డును తీసుకొని దాని ముఖం తెరిచాడు. కార్డుల జతలు మొత్తం కలిపితే 10 వస్తే, రెండవ విద్యార్థి ఆ రెండు కార్డులను తీసుకుంటాడు. మొదటి విద్యార్థి తిరిగి కార్డుని తీసుకుని తిరిగి ఆట మొదలు పెడతాడు.



## 20 వరకు లెక్కింపు

సిమ్రాన్ నాగ్‌పూర్‌లో ఉంటోంది. ఆమె నారింజ ప్యాక్ చేయడంలో తన తండ్రికి సహాయం చేస్తోంది. ఒక పెట్టెలో 10 నారింజ పళ్లు పడతాయి.మనం నారింజ పండ్ల సంఖ్యను లెక్కిద్దాం.

| | | |
|---|---|---|
|  | **10** | **10** పది |
|   | **10** మరియు **1** | **11** పదకొండు |
|   | **10** మరియు **2** | **12** పన్నెండు |

పిల్లలు 5 మరియు 10 సంఖ్యల విభజనలను అర్థం చేసుకొని గుర్తుంచుకోవడానికి చర్చను నిర్వహించండి. ఉదాహరణకు, 5 యొక్క విభజనలను చేసేటప్పుడు ఉపాధ్యాయుడు 2 అని చెబితే, పిల్లవాడు 3 అని చెప్పాలి. అదే విధంగా, 10 యొక్క విభజనలు చేసేటప్పుడు ఉపాధ్యాయుడు 4 అని చెబితే, పిల్లవాడు 6 అని ప్రతిస్పందించాలి. పిల్లలు 10కి మించి లెక్కించడం ప్రారంభించే సమయం ఇది. మునుపటి సంఖ్య కంటే ఎల్లప్పుడూ ఒక సంఖ్య ఎక్కువగా ఉంటుంది అనే వాస్తవం వైపు దృష్టిని ఆకర్షించండి.



© NCERT not to be republished

| | | |
|---|---|---|
|  | 10 మరియు 3 | 13 పదమూడు |
|  | 10 మరియు 4 | 14 పద్నాలుగు |
|  | 10 మరియు 5 | 15 పదహేను |
|  | 10 మరియు 6 | 16 పదహారు |
|  | 10 మరియు 7 | 17 పదిహేడు |
|  | 10 మరియు 8 | 18 పద్దెనిమిది |
|  | 10 మరియు 9 | 19 పందొమ్మిది |
|  | 10 మరియు 10 | 20 ఇరవై |

© NCERT not to be republished

11–20 వరకు సంఖ్యలు వ్రాయండి .

| 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | 14 | | | | | 19 | |
| | | | | | | 17 | | | |
| 11 | | | | | | | | | 20 |
| | | 13 | | | | | 18 | | |
| | | | | 15 | | | | | |
| | 12 | | | | | | | 19 | |

© NCERT not to be republished

పది సమూహాలు మరియు యూనిట్లను ఉపయోగించి మూర్త వస్తువులను 20 వరకు లెక్కించడానికి పిల్లలకు సహాయం చేయండి. వారికి 20కి మించకుండా కొన్ని విత్తనాలు లేదా గుండీలను ఇవ్వండి. ముందుగా సంఖ్యను అంచనా వేయమని, తర్వాత సమూహం చేసి లెక్కించమని వారిని అడగండి. అంచనా ఎంత దగ్గరగా ఉంది? పిల్లలు తమ అంచనాలకు ఆధారం చెప్పనివ్వండి.



## లెక్కించు మరియు వ్రాయు

ఎ. లెక్కించి సమాధానాలను రాయండి.





బి. సంఖ్యను చూపించడానికి పదుల ఫ్రేమ్‌లకు రంగు వేయండి

**14**

**19**

**16**

సి. సంఖ్యలను వరుసగా వ్రాయండి.

| | | | |
|---|---|---|---|
| 1 | | 3 | |
| 8 | | 6 | |
| 9 | | | 12 |
| | 15 | | |
| | | | 20 |

© NCERT not to be republished

డి. చిత్రాలలో పది సమూహం చుట్టు వలయం గీయండి మరియు సంఖ్యతో సరిపోల్చండి.

| | |
|---|---|
|  | 17 |
|  | 16 |
|  | 20 |
|  | 10 |

ఇ. ఆడుతున్నప్పుడు ఒక స్నేహితుల బృందం కొన్ని టవర్లను నిర్మించింది.



i. ఎత్తైన టవర్‌ని టిక్ ✓ చేయండి.

ii. ఏ టవర్ ఎక్కువ బ్లాక్‌లను ఉపయోగించింది? అందులో ఉపయోగించిన బ్లాక్‌ల సంఖ్యను వ్రాయండి. ____

iii. అతి తక్కువ సంఖ్యలో బ్లాక్‌లను ఉపయోగించిన టవర్ ఏది? అందులో ఉపయోగించిన బ్లాక్‌ల సంఖ్యను వ్రాయండి. ____

© NCERT not to be republished

## మనం చేద్దాం

ఎ. అతి చిన్న సంఖ్యచుట్టూ వృత్తం గీయండి

i. 8, 12, 6      ii. 14, 11, 19

బి. అతి పెద్ద సంఖ్యచుట్టూ వృత్తం గీయండి

i. 16, 19, 11      ii. 11, 17, 9

సి. పంజా కింద దాచిన సంఖ్యలను కనుగొనండి.

| | |
|---|---|
| i. | , 15, 16, , 18 |
| ii. | , 12, , 14, 15 |
| iii. | 15, , , , 19 |
| iv. | 13, , 15, ,  |



డి. పెద్ద నుండి చిన్న వరకు సంఖ్యలను వ్రాయండి.
11, 3, 16, 20, 13, 9

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | | | |

ఏ సంఖ్య పెద్దదో నిర్ణయించుకోవడానికి పిల్లలను వారి మార్గాలను కనుగొననివ్వండి. అలా ఎందుకు నిర్ణయించుకున్నారో వారిని అడగండి. 11 కంటే 15 పెద్దదని పిల్లలు అర్థం చేసుకోవాలి, ఎందుకంటే ఇది 11 కంటే 4 ఎక్కువ. అదే విధంగా 20 వరకు ఉన్న ఇతర సంఖ్యలకు కూడా వారు తెలుసుకోవాలి.



© NCERT not to be republished

ఇ. మనం లెక్కించి రాద్దాం





i. బ్లాక్‌ల సంఖ్య

ii. తెల్లని చుక్కల సంఖ్య

ఎఫ్. 1 నుండి 20 వరకు ఉన్న సంఖ్యలను కలపండి.




ఇది జంతువా లేక పక్షా?



## ప్రాజెక్టు పని

ఎ. మీ పరిసరాలలో 10 సమూహాలుగా ఉన్నవాటిని కనుగొనండి. ఉదాహరణకు, 10 బిందీలను కలిగి ఉన్న బిందీ కార్డులు.

బి. పిల్లలను 10 నుండి 20 వరకు వారి స్వంత నంబర్ కార్డులను తయారు చేయమని చెప్పండి. వారు పాత కార్డు బోర్డులు, వ్యర్థ పదార్థాలు మొదలైన వాటిని ఉపయోగించవచ్చు.

10 కంటే ఎక్కువ వస్తువులను లెక్కించేటప్పుడు 10 సమూహాన్ని గుర్తించేలా పిల్లలను ప్రోత్సహించండి



© NCERT not to be republished

# 5 ఎన్ని?

## తాతయ్యతో కలిసి బయటకు వెళ్తున్నాను!





పిల్లలు చిత్రాన్ని చూసి ఉద్యానవనంలో వారు చేసే కృత్యాలను తెలియజేయనివ్వండి. వారు పార్కుకు వచ్చిన వ్యక్తుల సంఖ్యను కూడా చర్చించవచ్చు, ఉదాహరణకు, మొదటి చిత్రంలో ఎంత మంది పిల్లలు ఆడుతున్నారు మరియు వారితో ఎంతమంది చేరారు. పిల్లలు తాత అమ్మమ్మ / నానమ్మలతో సమయం గడపడం యొక్క ప్రాముఖ్యతను చర్చించండి. వారికి గౌరవం చూపించే మార్గాలను చర్చించండి.

## మొత్తం ఎన్ని చెప్పండి? ఖాళీలు పూరించండి.



**4** పిల్లలు మరియు **2** పిల్లలు మొత్తం ____ పిల్లలు అవుతారు.

4 + 2 = ☐



**3** టాప్‌లు మరియు **1** టాప్ మొత్తం ______ టాప్‌లు అవుతాయి.

3 + 1 = ☐



**3** చీమలు మరియు **2** చీమలు కలిసి ______ చీమలు అవుతాయి.

3 + 2 = ☐



**4** పెన్సిల్స్ మరియు **3** పెన్సిల్స్ మొత్తం _____ పెన్సిల్స్ అవుతాయి.

4 + 3 = ☐

© NCERT not to be republished

చాలా మూర్త వస్తువులతో కూడికలు నేర్చుకోవడానికి పిల్లలకు తగినంత అవకాశాలను అందించండి. రెండు సమూహాలను (సమూహానం) కలపడం ద్వారా మరియు ఇప్పటికే ఉన్న వస్తువుల సమూహానికి (పెంపుదల) మరిన్ని వస్తువులను జోడించడం ద్వారా మొత్తం వస్తువుల సంఖ్యను కనుగొనేలా పిల్లలను ప్రోత్సహించండి. రెండు రకాల కూడిక సమస్యలపై పిల్లలతో సాధన చేయించాలి.



## జోడించండి గీయండి



**6** బంతులు మరియు **2** బంతులు మొత్తం _____ బంతులు అవుతాయి.

6 + 2 = ☐



7 + 1 = ☐



## మనం లెక్కిద్దాం

ఎ. మీ తల్లిదండ్రులకు మొత్తం ఎంత మంది సోదరులు మరియు సోదరీమణులు ఉన్నారు?

బి. మీకు మరియు మీ స్నేహితుడికి మొత్తంగా ఎంత మంది కుటుంబ సభ్యులు ఉన్నారు?

సి. మీ రెండు చేతులు మరియు కాళ్లలో మీకు మొత్తం ఎన్ని వేళ్లు ఉన్నాయి?

డి. మీరు మీ వేళ్లపై ఎన్ని సంఖ్యలను లెక్కించగలరు?

పిల్లలు అర్థం చేసుకునేలా మరియు కూడికా వాక్యాలను బిగ్గరగా చెప్పేలా ప్రోత్సహించండి. ఉదాహరణకు, నాలుగు మంది పిల్లలు మరియు ఇద్దరు పిల్లలు కలిసి మొత్తంగా 6 మంది పిల్లలు అవుతారు. మరియు 'కలిసి' అనే పదాన్ని సంకలనం (+) మరియు 'మొత్తం' అనే పదాన్ని ఈక్వల్ టు (=) గుర్తుతో కలపండి . సింబాలిక్ ప్రాతినిధ్యం లేదా సంఖ్యల జోడింపు వైపు పురోగమించే ముందు పిల్లలు 'మొత్తం' మొదలైన పదజాలాన్ని అభివృద్ధి చేయడంలో మూర్త వస్తువులతో పని చేసే అవకాశాలను అందించాలి.



© NCERT not to be republished

## మొత్తం వేళ్ల సంఖ్యను లెక్కించి రాయండి.



$4 + 3 =$ ______



$3 + 2 =$ ______



$5 + 3 =$ ______



$4 + 0 =$ ______



$4 + 4 =$ ______



## మనం ఆడుకుందాం-పాచికలతో కూడిక!

రెండు పాచికలను ఒకేసారి దొర్లించండి. రెండు పాచికలపై గల మొత్తం చుక్కల సంఖ్యను కనుగొనండి. ఇప్పుడు మీ స్నేహితుడిని పాచికలు దొర్లించి మొత్తం చుక్కల సంఖ్యను కనుగొనమని అడగండి. ఎవరు ఎక్కువ స్కోర్ చేస్తారో తెలుసుకోండి.



© NCERT not to be republished



## మనం చేద్దాం

కిషోర్ మరియు నిత్య కూడా అదే ఆట ఆడారు. వారి పాచికలపై పడిన చుక్కలు ఇక్కడ ఉన్నాయి. వారి స్కోర్ బోర్డులో (✓) చేస్తూ కిషోర్ మరియు నిత్య ఎవరెవరు ఎన్నిసార్లు గెలిచారో కనుగొనండి.



| | కిషోర్ | నిత్య |
|---|---|---|
| ఎ. | ✓ | |
| బి. | | |
| సి. | | |
| డి. | | |
| ఇ. | | |





# పూసలు మరియు దారం

క్రింద ఇవ్వబడిన సంఖ్యల ప్రకారం పూసలదండలోని పూసలకు రంగు వేయండి మరియు మొత్తం రంగు పూసల సంఖ్యను కనుగొనండి.

ఎ. $3 + 4 =$ ☐



బి. $4 + 2 =$ ☐



సి. $5 + 4 =$ ☐



డి. $2 + 7 =$ ☐



ఇ. $7 + 3 =$ ☐



పూసలదండలతో ఆడుకునేలా పిల్లలను ప్రోత్సహించండి. సంకలన ప్రక్రియపై దృష్టి పెట్టండి . పిల్లలు ఉపయోగిస్తున్న వ్యూహాల గురించి చర్చించండి.



© NCERT not to be republished

## దూకండి - మొత్తాన్ని కనుక్కోండి

4 + 2 =




3 + 2 =




5 + 3 =




6 + 3 =




© NCERT not to be republished

## మీరు స్వంతంగా కలపండి

అబ్దుల్ మరియు రిహానా రెండు రకాలుగా సంఖ్యల కూడిక చేస్తున్నారు. మొత్తాన్ని కనుగొనడంలో వారికి సహాయం చేయండి.



$$\begin{array}{r} 2 \\ +\ 3 \\ \hline \square \end{array}$$

$2 + 3 = \square$

$$\begin{array}{r} 5 \\ +\ 1 \\ \hline \square \end{array}$$

$5 + 1 = \square$

$$\begin{array}{r} 3 \\ +\ 3 \\ \hline \square \end{array}$$

$3 + 3 = \square$

$$\begin{array}{r} 9 \\ +\ 1 \\ \hline \square \end{array}$$

$9 + 1 = \square$

© NCERT not to be republished

## మనం చేద్దాం

ఎ. సంఖ్య జతలను పూరించండి.













కోణార్క్ సూర్య రథంలో చక్రం

బి. కింది వాటిని జోడించి సరిపోల్చండి.

| | | |
|---|---|---|
| 1 + 4 | 5 | 4 + 2 |
| 6 + 3 | 6 | 3 + 4 |
| 5 + 2 | 7 | 3 + 2 |
| 0 + 6 | 9 | 5 + 4 |

## ప్రాజెక్టు పని

0 నుండి 9 వరకు పది కార్డులను తీసుకోండి

కార్డులను వాటి మొత్తం తప్పనిసరిగా 9 ఉండే విధంగా అమర్చండి.

ఈ విధంగా అమర్చడానికి చాలా మార్గాలు ఉన్నాయి. మీరు దీన్ని ఎన్నివిధాలుగా అమర్చగలరు?

☐ + ☐ = 9

☐ + ☐ + ☐ = 9

☐ + ☐ = 9

© NCERT Not to be republished

## కూడిక కథ

ఎ. రాఘవ  వద్ద 4 శంఖువులు , సరిత  వద్ద 5 శంఖువులు  ఉన్నాయి. వారిద్దరి వద్ద కలిసి మొత్తం ఎన్ని శంఖువులు ఉన్నాయి? ☐

బి. రంజీత్ వద్ద 3 గోళీలు  మరియు మీనాక్షి వద్ద 6 గోళీలు  ఉన్నాయి. వారిద్దరి వద్ద కలిసి మొత్తం ఎన్ని గోళీలు ఉన్నాయి? ☐

సి. ఒక సంచిలో 3 కొబ్బరికాయలు  ఉన్నాయి. మరో సంచిలో 4 కొబ్బరికాయలు  ఉన్నాయి. రెండింటిలో కలిపి మొత్తం ఎన్ని కొబ్బరికాయలు ఉన్నాయి? ☐

## మన సంచిల్లో ఏముందో చూద్దాం.

మీ స్నేహితుడితో దీన్ని చేయండి. దిగువన సమాధానాలను వ్రాయండి.

ఎ. నా బ్యాగ్‌లో  ________ పుస్తకాలు ఉన్నాయి మరియు నా స్నేహితుడి వద్ద ______ పుస్తకాలు ఉన్నాయి. మా ఇద్దరి వద్ద కలిపి మొత్తం _____ పుస్తకాలు ఉన్నాయి.

బి. నా దగ్గర ______ పెన్సిళ్లు ఉన్నాయి మరియు నా స్నేహితుడి వద్ద ______ పెన్సిళ్లు ఉన్నాయి. మా వద్ద మొత్తం ______ పెన్సిళ్లు ఉన్నాయి.

సి. నా దగ్గర ______ నోట్ పుస్తకాలు ఉన్నాయి మరియు నా స్నేహితుడి వద్ద ______ నోట్ పుస్తకాలు ఉన్నాయి. మా వద్ద మొత్తం ______ నోట్ పుస్తకాలు ఉన్నాయి.



## ఆలోచించండి మరియు చేయండి




ఇచ్చిన పట్టికలో 1, 2 మరియు 3 అంకెలను చుక్కల పంక్తుల ద్వారా చూపిన విధంగా వ్రాయండి. తద్వారా ప్రతి మార్గంలోని అంకెలను కూడిన 6 వస్తుంది.

ఈ కృత్యాన్ని జంటగా నిర్వహించవచ్చు. వారి స్వంత సమస్యలను మరియు ప్రశ్నలను సృష్టించడానికి పిల్లలను ప్రోత్సహించండి. కోణార్క్, ఒడిషా లోని ప్రపంచంలోని అత్యంత పురాతనమైన సూర్య దేవాలయం గురించి క్లాస్‌లో చర్చించండి. కోణార్క్ సూర్యరథంలోని చక్రం యొక్క చిత్రాన్ని (పేజీ 56) సూచించండి.



© NCERT not to be republished

# ఐదుగురు చిన్న పిల్లలు

ఐదుగురు చిన్న పిల్లలు
మీ చేయి పైకెత్తండి
ఇదిగో మీ వంతు వచ్చింది
ఒకరు గర్జనతో బయటకు దిగారు
ఇప్పుడు మనం నలుగురం!







నలుగురు చిన్న పిల్లలు
మీ చేయి పైకెత్తండి
ఇదిగో మీ వంతు వచ్చింది
ఒకరు బయటకు చెట్టు దగ్గరికి దిగారు
ఇప్పుడు మనం ముగ్గురం!




ముగ్గురు చిన్న పిల్లలు
మీ చేయి పైకెత్తండి
ఇదిగో మీ వంతు వచ్చింది
ఒకరు బయటకు దిగారు ,
మెరుస్తున్న బూటుతో
ఇప్పుడు మనం ఇద్దరం!"

© NCERT not to be republished

ఇద్దరు చిన్న పిల్లలు
మీ చేయి పైకెత్తండి
ఇదిగో మీ వంతు వచ్చింది
ఒకరు బయటకి దిగారు,
సూర్యుడిని చూస్తూ
ఇప్పుడు ఒకరు మిగిలారు!







ఒక చిన్న పిల్లాడు
మీ చేయి పైకెత్తండి
ఇదిగో మీ వంతు వచ్చింది
చివరి విద్యార్థి బయటకి దిగారు ,
చాలా ఆనందంతో
ఇప్పుడు, ఎవరూ లేరు!



## మనం మాట్లాడుకుందాం

ఎ. మొదట బస్సులో ఎంత మంది పిల్లలు ఉన్నారు?

బి. మొదటి వంతులో ఎంత మంది పిల్లలు బస్సు నుండి కిందకు దిగారు?

సి. మొదటి స్టాప్ తర్వాత బస్సులో ఎంత మంది పిల్లలు మిగిలి ఉన్నారు?

డి. డి. రెండవ వంతు తర్వాత ఎంత మంది పిల్లలు మిగిలి ఉన్నారు? అదేవిధంగా మూడవ, నాల్గవ మరియు ఐదవ వంతులకి కూడా సమాధానం ఇవ్వండి

ఇ. బస్సులో చివరికి ఎంత మంది పిల్లలు మిగిలి ఉన్నారు?



## ప్రాజెక్టు పని

మీ ఇంట్లో ఉన్న వ్యక్తుల సంఖ్యను తెలపండి. ఎంతమంది పాఠశాలకు, పని కోసం వెళ్తున్నారు మరియు ఎంతమంది ఇంట్లోనే ఉంటున్నారు.

© NCERT not to be republished



## మనం చేద్దాం

### ఎంతమంది మిగిలారు?

ఎ. ఖాళీలను పూరించండి.

i.

  

6 కప్పలు    2 దూరంగా దూకాయి    ______ మిగిలాయి

6 – 2 = ______

ii.

  

7 గాలి బుడగలు    ______ ఎగిరి పోయాయి    5 మిగిలాయి

7 – 2 = ______

iii.

  

9 అరటిపండ్లు    6 తీసుకెళ్లారు    _____ మిగిలాయి

9 – 6 = ______

© NCERT not to be republished

బి. మిగిలిపోయిన వస్తువుల చిత్రాలు గీయండి మరియు ఖాళీలను పూరించండి.

i.

  

____ కుండలు ____ కుండ పగిలింది ____ మిగిలాయి

3 − ______ = ______

ii.

  

7 లడ్డూలు 4 తిన్నారు ____ మిగిలాయి

7 − 4 = ______

iii.

  

7 బంతులు ______ తీసుకువెళ్లారు ______ మిగిలాయి

7 − ______ = ______

సి. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానమివ్వండి.

i. మనీషా  దగ్గర 9 అరటిపళ్లు  ఉన్నాయి. ఆమె 3 అరటిపండ్లు తిన్నది. ఎన్ని అరటిపండ్లు మిగిలాయి? ☐

ii. పువ్వులపై 8 సీతాకోకచిలుకలు  ఉన్నాయి. 5 సీతాకోక చిలుకలు ఎగిరిపోయాయి. ఎన్ని సీతాకోకచిలుకలు మిగిలి ఉన్నాయి?

☐

© NCERT not to be republished

## మనం చేద్దాం

మీరు స్వంతంగా ఒక పది చుక్కల కార్డుని తయారు చేయండి. మీ స్నేహితులకు కనిపించకుండా కొన్ని చుక్కలను దాచండి. ఎన్ని చుక్కలు దాగి ఉన్నాయో వారిని అడగండి.



### ఎన్ని చుక్కలు దాచబడ్డాయి మరియు ఎన్ని చుక్కలు కనిపిస్తున్నాయి?

| మొత్తం చుక్కలు 10 | దాచబడ్డ చుక్కలు | కనిపించే చుక్కలు |
|---|---|---|
|  | 0 | 10 |
|  | | |
|  | | |
|  | | |

## ప్రాజెక్టు పని

పిల్లలచే ఒక 8 చుక్కల కార్డును తయారుచేయించండి. ఇప్పుడు వారి చేతులు లేదా రుమాలు ఉపయోగించి కొన్ని చుక్కలను దాచమనండి . ఎన్ని చుక్కలు దాచబడ్డాయి మరియు ఎన్ని కనిపిస్తున్నాయి? సంఖ్యలలో ఏదైనా నమూనా ఉందా? ఇతర సంఖ్యలతో కూడా ఈ కృత్యాన్ని చేయించండి. చుక్కలు దాచకుండా ఇలా చేయడం సాధ్యమేనా?

© NCERT not to be republished

**అంకెల స్ట్రిప్‌పై వెనుకకు వెళ్లండి.**




ఎ. 9 నుండి 3 అడుగులు వెనక్కి దూకు.




$9 - 3 = 6$

బి. 7 నుండి 4 అడుగులు వెనక్కి దూకు.




$7 - 4 =$ ______

**తీసివేత్తని మీరు స్వంతంగా చేయండి.**

ఎ. $8 - 2 =$ ______

బి. $7 - 3 =$ ______

సి. $9 - 5 =$ ______

డి. $6 - 3 =$ ______

ఇ. $5 - 1 =$ ______

ఎఫ్. $4 - 2 =$ ______

© NCERT not to be republished

# 6 కూరగాయల పొలం



రూమీ మరియు షమీ పొలం నుండి కూరగాయలు కోయడంలో ఒకరికొకరు సహాయపడ్డారు. ఒక్కొక్కరు ఒక్కో బుట్ట తీసుకుని కూరగాయలు కోసారు. వారిద్దరూ ఎన్ని కూరగాయలు కోసారో చూద్దాం.



రూమీ యొక్క బుట్టలో వున్నవి



షమీ యొక్క బుట్టలో వున్నవి



ఇద్దరివి కలిపి ఒక బుట్టలో వున్నవి

ఎ. 7 టమాటాలు మరియు 5 టమాటాలు మొత్తం 12 టమాటాలు అయ్యాయి.

7 + 5 = ________





బి. ఒక బుట్టలో 9 క్యారెట్లు మరియు మరొక బుట్టలో 4 క్యారెట్లు.

9 + 4 = ______





సి. ఒక బుట్టలో 8 ముల్లంగిలు, మరో బుట్టలో 8 ముల్లంగిలు.

8 + 8 = _____



## ప్రాజెక్టు పని

మీ ఇల్లు, పాఠశాల లేదా దగ్గరలోని స్థలంలో ఏదైనా కూరగాయల మొక్కను నాటండి. మీ అనుభవాలను మీ కుటుంబ సభ్యులతో పంచుకోండి. మొక్కను సంరక్షించండి. మీరు పెరుగుతున్న మొక్క యొక్క చిత్రాలను ఫోటో తీయండి లేదా గీయండి.

© NCERT not to be republished

## మనం ఆడుకుందాం







© NCERT not to be republished

## మీరు గిస్‌లాడిలో ఈ సంఖ్యలను ఎలా జోడించవచ్చో చూపండి.

13 + 4 =




14 + 5 =



6 + 8 =



5 + 7 =



## దూకి మొత్తాన్ని కనుగొనండి.

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|

| | |
|---|---|
| 8 + 5 = 13 | 5 + 3 = 8 |
| 13 + 3 = ☐ | ☐ + ☐ = 13 |
| 2 + 16 = ☐ | ☐ + ☐ = 10 |
| 4 + 12 = ☐ | ☐ + ☐ = 18 |

## మీ స్వంతంగా కలపండి.

ఎ. సప్నా దగ్గర 12 రంగుల పెన్సిళ్లు  ఉన్నాయి. గౌరీ దగ్గర 6 రంగుల పెన్సిళ్లు  ఉన్నాయి. మొత్తం ఎన్ని పెన్సిళ్లు ఉన్నాయి?




సప్నా మొదట 12 మరియు ఆపై 6 లెక్కించారు. మొత్తం 18 వచ్చింది.

12 + 6 = 18

కూడిక ప్రక్రియ గురించి చర్చించండి. పిల్లలు 12ని లెక్కించి, ఆపై 4ని ఎలా కలుపుతారు? వారు అనుసరిస్తున్న వ్యూహాలను చర్చించండి.



© NCERT not to be republished

గౌరి ఈ కింది విధంగా చేసింది

$12 + 6$

$10 + 2 + 6$

$10 + 8 = 18$




మీరు దీనికి భిన్నంగా చేయగలరా?ప్రయత్నించి, మీ గురువుతో చర్చించండి.

బి. అమన్ వద్ద 8 లడ్డూలు ఉన్నాయి. చరణ్‌జీత్ 6 లడ్డూలను తీసుకువచ్చాడు. మొత్తం ఎన్ని లడ్డూలు ఉన్నాయి? ☐



సి. షీనాకు 12 గాజులు ఉన్నాయి, ఆమె సోదరి నుండి ఆమెకు మరో 6 గాజులు వచ్చాయి. ఇప్పుడు ఆమె వద్ద మొత్తం ఎన్ని గాజులు ఉన్నాయి? ☐





## మనం చేద్దాం

మీరు విహారయాత్ర కోసం ఏమి తీసుకురావాలనుకుంటున్నారు? మీ స్నేహితుడితో చర్చించండి. కింద సూచించిన ఖాళీ స్థలంలో మీరు పిక్నిక్‌కి తీసుకెళ్లాలనుకుంటున్న వస్తువుల చిత్రాలను గీయండి. అలాగే మొత్తం వస్తువుల సంఖ్యను కూడా వ్రాయండి.

© NCERT not to be republished

## తీసివేత

మరి కొన్ని సంఖ్యలను తీసివేయండి.



15 – 9 = 6

| | | | |
|---|---|---|---|
| ఎ. |  16 – 4 = ☐ | బి. |  12 – 5 = ☐ |
| సి. |  14 – 7 = ☐ | డి. |  16 – 6 = ☐ |
| ఇ. |  15 – 5 = ☐ | ఇ. | 15 – 0 = ☐ |
| జి. | 17 – 9 = ☐ | హెచ్. | 13 – 3 = ☐ |

© NCERT not to be republished

## ఎగరండి మరియు దూకండి

అంజలి, రేణు ఎగిరి గంతులు వేస్తూ ఆడుకుంటున్నారు.






## మనం చేద్దాం

ఆటస్థలంలో లేదా ఇంట్లో సంఖ్యల స్ట్రిప్‌ను తయారు చేయండి. మీరు ఒక ప్రదేశానికి చేరుకోవడానికి ఉన్న వివిధ మార్గాలను కనుగొనండి.

### కలపండి, తీసివేయండి మరియు సరిపోల్చండి

| | | |
|---|---|---|
| 8 + 7 | 12 | 15 – 3 |
| 9 + 9 | 15 | 18 – 1 |
| 10 + 2 | 14 | 17 – 2 |
| 16 + 1 | 17 | 18 – 0 |
| 11 + 3 | 18 | 16 – 2 |

ఇలాంటి ప్రశ్నలను మరిన్ని తయారు చేయండి. ఈ ప్రశ్నలకు పరిష్కారం కనుగొనడానికి పిల్లలను వారి స్వంత వ్యూహాలకు పదును పెట్టనివ్వండి.



© NCERT not to be republished

## సమస్యల కథలు

**మీ సమాధానాలను గడుల్లో రాయండి.**

ఎ. ఒక కుమ్మరి దగ్గర 9 దీపాలు ఉన్నాయి. అతను 5 దీపాలు అమ్మాడు. ఆ తర్వాత మరో 7 దీపాలు తయారుచేశాడు. అతని వద్ద ఇప్పుడు ఎన్ని దీపాలు ఉన్నాయి?



బి. మొదటి స్టాప్‌లో 6 మంది పిల్లలు బస్సులో కూర్చున్నారు. రెండో స్టాప్‌లో మరో 8 మంది పిల్లలు బస్సు ఎక్కారు. మూడో బస్టాప్‌లో ఏడుగురు పిల్లలు దిగారు. మూడో స్టాప్ లో బస్సులో ఎంత మంది పిల్లలు ఉన్నారు?




సి. ఒక బస్సులో 18 సీట్లు ఉన్నాయి. అందులో అప్పటికే 9 మంది పిల్లలు కూర్చుంటే ఇంకా ఎంత మంది పిల్లలు బస్సులో కూర్చోగలరు?

డి. కుల్జీత్ పెట్టెలో 14 చాక్లెట్లు ఉన్నాయి. ఆమె తన స్నేహితులకు కొన్ని చాక్లెట్లను ఇవ్వగా ఆమె వద్ద 6 చాక్లెట్లు మిగిలాయి. ఆమె తన స్నేహితులకు ఎన్ని చాక్లెట్లు ఇచ్చింది?

ఇ. రామన్ వద్ద 12 అరటిపండ్లు ఉన్నాయి. వాటిలో అతను కొన్ని తినగా 5 అరటిపళ్లు మిగిలాయి. అంటే అతను ఎన్ని అరటిపండ్లు తిన్నాడు?

© NCERT not to be republished

# 7 లీనా యొక్క కుటుంబం

## లీనా యొక్క కుటుంబ కలయిక

లీనా తన కుటుంబంతో ఒక గ్రామంలో ఉంటోంది. ఆమె తన తాత, నానమ్మ, తల్లిదండ్రులు మరియు సోదరుడు షాన్వీర్‌తో కలిసి ఉంటుంది. ఆమె మేనమామలు, అత్తలు మరియు వాళ్ళ పిల్లలు వారి ఇంటికి దగ్గరలో నివసిస్తున్నారు.



లీనా స్టూల్ మీద నిలబడి ఉంది. ఆమె ఎత్తుగా ఉండటాన్ని ఇష్టపడుతుంది. ఈ కుటుంబంలో అత్యంత ఎత్తైన సభ్యుడిని కనుగొని, వారి చుట్టు వృత్తం గీయండి.

లీనా కుటుంబం మిగతా కుటుంబ సభ్యులందరినీ ఒక చోటికి ఆహ్వానించింది.





## మనం మాట్లాడుకుందాం

ఎ. లీనా యొక్క కుటుంబంలో ఎంత మంది సభ్యులు ఉన్నారు?

బి. కుటుంబంలో ఎత్తైన సభ్యుడిని టిక్ చేయండి.

సి. అందరికంటే పొట్టిగా ఉన్న కుటుంబ సభ్యునిపై టోపీని గీయండి.

డి. లీనా తల్లి కంటే పొడుగ్గా ఉండి లీనా తండ్రి కంటే పొట్టిగా ఉన్న వారెవరు?

ఇ. మీ కుటుంబంలో అత్యంత పొడవైన మరియు అత్యంత పొట్టి అయిన సభ్యులు ఎవరు?

ఎఫ్. మీ తరగతిలో అత్యంత పొడవైన విద్యార్థి ఎవరు?

జి. మీ తరగతి గదిలో మీ కంటే ఎంత మంది పిల్లలు పొడవుగా ఉన్నారు?

© NCERT not to be republished




లీనా కొండ ప్రాంతంలో గుడిసె ఆకారంలో ఉండే ఇంట్లో నివసిస్తుంది. చిత్రంలో మీరు ఆమె ఇంటిని గుర్తించగలరా? సరైన ఎంపిక చుట్టూ వృత్తం గీయండి:

ఎ. ఆమె ఇల్లు దుకాణానికి **దగ్గరగా/దూరంలో** మరియు పాఠశాలకు **దగ్గరగా/దూరంలో** ఉంది.

బి. పాఠశాల దుకాణానికి **దగ్గరగా/దూరంలో** మరియు ఎర్రరంగు పైకప్పు ఇళ్లకు **దగ్గరగా/దూరంలో** ఉంది.

సి. విద్యార్థి పాఠశాల బస్సుకు **దగ్గరగా/దూరంలో** మరియు పాఠశాలకు **దగ్గరగా/దూరంలో** ఉంటాడు.

## అద్భుతమైన వాస్తవాలు

ఇది సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం. దీనిని స్టాట్యూ ఆఫ్ యూనిటీ (ఐక్యతా విగ్రహం) అని కూడా పిలుస్తారు. ఇది ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహం. ఇది భారతదేశంలోని గుజరాత్‌లో ఉంది



© NCERT not to be republished

## మనం చేద్దాం

ఎ. అన్నింటికంటే పొడవైన దానిని టిక్ ✓ చేయండి

i.



ii.



బి. అన్నింటికంటే తక్కువ ఎత్తు ఉన్న దానిని టిక్ ✓ చేయండి

i.



ii.



సి. అన్నింటికంటే లావు ఉన్న దానిని టిక్ ✓ చేయండి

i.



ii.



డి. అన్నింటికంటే సన్నగా ఉన్న దానిని టిక్ ✓ చేయండి

i.



ii.



© NCERT not to be republished

## ఆలోచించండి మరియు చేయండి

దీని కంటే పొడవైన కర్ర లేదా పెదురును గీయండి—



దీని కంటే చిన్న తాడును గీయండి—



నానమ్మ చిత్ర స్వెటర్ పొడవును చేతి పరిధి (జాన) తో కొలుస్తున్నది.




చిత్ర తన చేతి పరిధి (జాన)ని ఉపయోగించి కర్ర, బల్ల , పెన్సిల్ మరియు నోట్‌బుక్ పొడవును కూడా కనుక్కోవాలనుకుంటుంది.






© NCERT
not to be republished

## ఆలోచించి సమాధానం చెప్పండి

ఎ. నా బల్ల ______________ చేతి పరిధి (జాన) ల పొడవు ఉంది.

బి. నా బ్యాగ్ ______________ చేతి పరిధి (జాన) ల పొడవు ఉంది.

సి. నా తరగతి గదిలోని నల్లబల్ల ______________ చేతి పరిధి (జాన) ల పొడవు ఉంది.

డి. నా గణిత పుస్తకం ______________ చేతి పరిధి (జాన) ల పొడవు ఉంది.

ఇ. నా చేయి ______________ చేతి పరిధి (జాన) ల పొడవు ఉంది.

డి. నా స్నేహితుని చేయి ______________ చేతి పరిధి (జాన) ల పొడవు ఉంది.

చిత్ర తన చేతి పరిధి (జాన)ని ఉయోగించి ఈ వస్తువులన్నింటి పొడవును కనుగొనగలదా? మీ చుట్టూ ఉన్న వస్తువులలో చేతి పరిధి (జాన) కంటే తక్కువగా ఉన్న వాటిని కనుగొని వాటి చుట్టూ వలయం గీయగలరా? ఈ వస్తువుల పొడవును కనుక్కోవడానికి మనం వేళ్లను కూడా ఉపయోగించవచ్చా?



© NCERT not to be republished



## మనం చేద్దాం

ఈ వస్తువుల పొడవును కనుగొనడానికి మీరు చేతి పరిధి (జాన) లేదా వేళ్ల లో దేనిని ఎంచుకుంటారు? ఎందుకు? పట్టికలో మీ ఎంపికల చుట్టూ వలయం చేయండి. ఈ వస్తువుల పొడవును కనుగొనే ముందు వాటి పొడవును ఊహించడానికి ప్రయత్నించండి.

| వస్తువుల పేర్లు | మీరు వేటిని ఉపయోగిస్తారో దాని చుట్టూ వలయం గీయండి? | నా అంచనా | నాకు వచ్చినది |
|---|---|---|---|
| సీసా  |  చేతి పరిధి (జాన) లేదా వేళ్లు | | |
| చెంచా  |  చేతి పరిధి (జాన) లేదా వేళ్లు | | |
| పెన్సిల్  |  చేతి పరిధి (జాన) లేదా వేళ్లు | | |
| నా స్నేహితుడి ముక్కు  |  చేతి పరిధి (జాన) లేదా వేళ్లు | | |
| కాలు  |  చేతి పరిధి (జాన) లేదా వేళ్లు | | |
| తాళం చెవి  |  చేతి పరిధి (జాన) లేదా వేళ్లు | | |

© NCERT not to be republished

| పాదం పొడవుతో కొలత | పాదం పొడవు యొక్క నా అంచనా | వచ్చిన పాదం పొడవు కొలత |
|---|---|---|
| నేను కూచున్న చోటు నుండి తరగతి గది తలుపు మధ్య దూరం | | |
| తరగతి గదికి ఒకవైపు | | |
| మంచానికి మరియు వాష్‌రూమ్‌కి మధ్య దూరం | | |
| మీ గది యొక్క రెండు గోడల మధ్య దూరం | | |





## మనం చేద్దాం

ఎ. బరువైన వస్తువును టిక్ ✓ చేయండి.

i.





ii.





బి. తేలికైన వస్తువును టిక్ ✓ చేయండి

i.







ii.







© NCERT not to be republished

సి. బరువైన వస్తువుకి రంగు వేయండి.

i.



ii.



iii.



iv.



డి. తేలికైన వస్తువుకు రంగు వేయండి.

i.



ii.



iii.



iv.



## మనం మాట్లాడుకుందాం

ఎ. నువ్వు మరియు నీ స్నేహితుడిలో ఎవరు ఎక్కువ బరువు కలిగి ఉంటారు? మీరు ఎలా తెలుసుకొంటారు? తరగతిలో చర్చించండి.

బి. మీ బరువును తెలుసుకోండి. మీ బరువు సాధారణంగా ఎలా, ఎక్కడ తనిఖీ చేయబడుతుందో మీరు చెప్పగలరా?

© NCERT not to be republished



## మనం చేద్దాం

### ఎ. బకెట్‌ను నీటితో నింపండి.



i. బకెట్‌ని నింపడానికి ____________ జగ్గుల నీరు అవసరం.

ii. బకెట్‌ని నింపడానికి ____________ గ్లాసుల నీరు అవసరం.

iii. బకెట్‌ని నింపడానికి ____________ గిన్నెల నీరు అవసరం.

### బి. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానమివ్వండి.

i. మీ నీళ్ల సీసాని నింపడానికి ఎన్ని కప్పుల నీరు అవసరం? ___________

ii. ఇప్పుడు అదే కప్పుతో మీ స్నేహితుడి నీళ్ల సీసా నింపండి. మీ స్నేహితుడి నీళ్ల సీసాని నింపడానికి ఎన్ని కప్పుల నీరు అవసరం? ___________

iii. ఏ సీసాలో ఎక్కువ నీరు పడుతుంది? ___________

iv. మరొక సీసాతో దీన్ని ప్రయత్నించండి. ఏ సీసాలో తక్కువ నీరు పడుతుంది?

### సి. ఎక్కువ నీరు దేనిలో పడతాయో దాని చుట్టూ వలయం గీయండి.











© NCERT not to be republished

## డి. నీరు మనకు చాలా ఉపయోగకరం.

కింద ఇచ్చిన పనులు చేయడానికి అవసరమైన నీటి మొత్తాన్ని టిక్ ✓ చేయండి.

i.



పళ్ళు తోముకోవడం కోసం



ఒక బకెట్ నిండా నీళ్ళు



ఒక జగ్గు నిండా నీళ్ళు

ii.



స్నానం కోసం



ఒక బకెట్ నిండా నీళ్ళు



ఒక నీటి తొట్టి

iii.



2 గ్లాసుల నిమ్మకాయ రసం చేయడం కోసం



ఒక జగ్గు నిండా నీళ్ళు



ఒక బకెట్ నిండా నీళ్ళు

iv.



ఒక మొక్కకు నీరు పట్టడానికి



ఒక జగ్గు నిండా నీళ్ళు



ఒక బకెట్ నిండా నీళ్ళు

© NCERT not to be republished



## ప్రాజెక్టు పని

ఎ. స్నానం చేయడానికి షవర్ లేదా కొళాయి నీటికి బదులుగా బకెట్‌లో నీటిని ఎందుకు వాడాలో చర్చించండి.

బి. రంగురంగుల పొడవాటి కాగితపు ముక్కలను (స్ట్రిప్స్) ఒక భాగాన్ని పొట్టిగా మరియు మరొకటి పొడవుగా చింపి అతికించండి. ఈ కాగితపు ముక్కలు (స్ట్రిప్స్) వేర్వేరు పరిమాణాలలో ఉండాలి.

| **పొట్టి**<br>ఇవి పొట్టివి | **పొడవైనవి**<br>ఇవి పొడువ్వి |
|---|---|
| | |

సి. మోసుకువెళ్లడానికి తేలికైన మరియు కష్టంగా ఉన్న వస్తువుల జాబితాను తయారు చేయండి.

| **మోసుకెళ్లడం సులభం** | **మోసుకెళ్లడం కష్టం** |
|---|---|
| | |
| | |
| | |

డి. వివిధ పరిమాణాలు గల సీసాలు, గిన్నెలు మరియు గ్లాసులను తీసుకోండి. ఇప్పుడు సీసాలో ఎన్ని గ్లాసుల లేదా గిన్నెల నీరు నింపవచ్చో చూడండి. వీటిలో ఏది ఎక్కువ నీటిని నిల్వ చేయగలదు?

పిల్లలు రోజుకు ఎన్ని గ్లాసుల నీళ్లు తాగుతారో అడగండి. గ్లాసులో నీరు మిగిలితే, వాటిని పారవేయాలా లేదా మొక్కలకు పోయాలా అనే దాని గురించి చర్చించండి. నీరు మిగిలితే వారు ఏమి చేస్తారో అడగండి. తమ పరిసరాలలో వృధాగా పోతున్న నీరు గురించి వారికి అవగాహన కల్పించండి. వాడుకలో లేనప్పుడు కుళాయిని మూసివేయడం, నీటిని తిరిగి ఉపయోగించడం మొదలైన విధాలుగా నీటిని ఆదా చేసే ఇతర మార్గాలను కూడా చర్చించండి.





8

# సంఖ్యలతో వినోదం

సిమ్రాన్ నారింజ పండ్లను పెట్టెల్లో పెడుతోంది. ఒక్కో పెట్టెలో 10 నారింజలు పడతాయి. ఆమెకు ఎన్ని పెట్టెలు కావాలి?



ఆమె వాటిని పెట్టెల్లో ప్యాక్ చేసింది.



## అక్కడ ఎన్ని నారింజలు ఉన్నాయో తెలుసా?

| | | |
|---|---|---|
|  |  | **21** ఇరవై ఒకటి |
|  |  | **22** ఇరవై రెండు |

© NCERT not to be republished





ఇరువై
మూడు





**24**
ఇరవై నాలుగు





ఇరవై ఐదు





ఇరవై ఆరు





**27**
ఇరవై ఏడు

© NCERT not to be republished

| | | |
|---|---|---|
|  |  | 28<br>ఇరువై ఎనిమిది |
|  |  | ఇరవై తొమ్మిది |
|  |  | 30<br>ముప్పై |

## 21 నుండి 30 వరకు వ్రాయండి

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 21 | | | | 25 | | | | | |
| | | 23 | | | | | | | 30 |
| | 22 | | | | | 27 | | | |

© NCERT not to be republished

## పువ్వుల సంఖ్య మరియు వేప పుల్లల సంఖ్యను లెక్కిద్దాం.





### సంఖ్య 31 నుండి 50

| | | | |
|---|---|---|---|
|  | 31<br>ముప్పై ఒకటి |  | 36<br>ముప్పై ఆరు |
|  | 32<br>ముప్పై రెండు |  | ముప్పై ఏడు |
|  | ముప్పై మూడు |  | ముప్పై ఎనిమిది |
|  | ముప్పై నాలుగు |  | 39<br>ముప్పై తొమ్మిది |
|  | 35<br>ముప్పై ఐదు |  | 40<br>నలభై |

© NCERT not to be republished

| | | | |
|---|---|---|---|
|  | 41<br>నలభై ఒకటి |  | 46<br>నలభై ఆరు |
|  | ( )<br>నలభై రెండు |  | ( )<br>నలభై ఏడు |
|  | 43<br>నలభై మూడు |  | ( )<br>నలభై ఎనిమిది |
|  | ( )<br>నలభై నాలుగు |  | 49<br>నలభై తొమ్మిది |
|  | 45<br>నలభై ఐదు |  | 50<br>యాభై |



## మనం చేద్దాం

ఎ. 1 నుండి 50 వరకు ఏదైనా నంబర్ కార్డుని తీయండి. మీరు క్లిప్ సహాయంతో నంబర్ కార్డుని సరైన స్థలంలో గిన్‌లాడిపై ఉంచగలరా?

బి. గిన్‌లాడిపై ఉంచిన నంబర్ కార్డులపై సంఖ్యను వ్రాయండి.




© NCERT not to be republished

## సంఖ్యలను లెక్కించి,వ్రాయండి.







## సంఖ్యను చూపించడానికి పదుల ఫ్రేమ్‌లను పూరించండి. మీ కోసం ఉదాహరణగా ఒకటి పూరించబడింది.

29
ఇరవై తొమ్మిది



41
నలభై ఒకటి



30
ముప్పై



పదుల గురించి, 21 నుండి 50 వరకు ఉన్న సంఖ్యల గురించి చెప్పడానికి గిన్‌లాడిని ఉపయోగించండి. అలాగే మొదట్లో గిన్‌లాడి లేదా నంబర్ లైన్‌ని ఉపయోగించి ఏదైనా ఇచ్చిన సంఖ్య నుండి వెనుకకు లెక్కించమని పిల్లలను ప్రోత్సహించండి. ఒక్కసారి ఆత్మవిశ్వాసం పొందితే గగిన్‌లాడి లేకుండా కూడా గణన చేయగలరు.



© NCERT not to be republished

## ఖాళీలను పూరించండి






## ప్రాజెక్టు పని

తన అగ్గిపెట్టెలో యాభైకి పైగా అద్భుతమైన వస్తువులను ప్యాక్ చేసినట్లు ఫర్హా తెలిపింది. ఈ వస్తువులు ఏమిటో అని ఆమె స్నేహితులు ఆశ్చర్యపోయారు. ఆమె తన పెట్టెను తెరిచినప్పుడు వారికి పెద్ద ఆశ్చర్యం కలిగింది.

మీరు కొన్ని వస్తువులను సేకరించి, అగ్గిపెట్టెలో ఎన్ని పట్టగలవో చూడగలరా?



© NCERT not to be republished

## 51 నుండి 99 వరకు సంఖ్యలు

అంకిత తన ఇంటికి అద్దాలు అంటిస్తోంది. ఆమె డిజైన్‌లో ఎన్ని అద్దాలు ఉపయోగించారో తెలుసుకోవడానికి ఆమెకు సహాయం చేయండి. ______



### 51 నుండి 60 వరకు ఉన్న సంఖ్యలను లెక్కించండి మరియు వ్రాయండి

| | | | |
|---|---|---|---|
|  | 51 యాభై ఒకటి |  | ______ యాభై ఆరు |
|  | 52 యాభై రెండు |  | ______ యాభై ఏడు |
|  | ______ యాభై మూడు |  | ______ యాభై ఎనిమిది |
|  | ______ యాభై నాలుగు |  | 59 యాభైతొమ్మిది |
|  | ______ యాభై ఐదు |  | 60 అరవై |

© NCERT not to be republished

## 61 నుండి 80 వరకు ఉన్న సంఖ్యలను లెక్కించండి మరియు వ్రాయండి

| | | | |
|---|---|---|---|
|  | 61 అరవై ఒకటి |  | 71 డెబ్బై ఒకటి |
|  | 62 అరవై రెండు |  | 72 డెబ్బై రెండు |
|  | అరవై మూడు |  | డెబ్బై మూడు |
|  | అరవై నాలుగు |  | 74 డెబ్బై నాలుగు |
|  | అరవై ఐదు |  | 75 డెబ్బై ఐదు |
|  | అరవై ఆరు |  | డెబ్బై ఆరు |
|  | అరవై ఏడు |  | డెబ్బై ఏడు |
|  | అరవై ఎనిమిది |  | 78 డెబ్బై ఎనిమిది |
|  | అరవై తొమ్మిది |  | డెబ్బై తొమ్మిది |
|  | 70 డెబ్బై |  | 80 ఎనభై |

© NCERT not to be republished

## 81 నుండి 100 వరకు సంఖ్యలను లెక్కించండి మరియు వ్రాయండి

| | | | |
|---|---|---|---|
|  | 81 ఎనభై ఒకటి |  | 91 తొంభై ఒకటి |
|  | ____ ఎనభై రెండు |  | ____ తొంభై రెండు |
|  | 83 ఎనభై మూడు |  | ____ తొంభై మూడు |
|  | ____ ఎనభై నాలుగు |  | ____ తొంభై నాలుగు |
|  | ____ ఎనభై ఐదు |  | 95 తొంభై ఐదు |
|  | 86 ఎనభై ఆరు |  | ____ తొంభై ఆరు |
|  | ____ ఎనభై ఏడు |  | 97 తొంభై ఏడు |
|  | ____ ఎనభై ఎనిమిది |  | ____ తొంభై ఎనిమిది |
|  | 89 ఎనభై తొమ్మిది |  | ____ తొంభై తొమ్మిది |
|  | 90 తొంభై |  | 100 వంద |

© NCERT not to be republished

## మనం చేద్దాం

ఒక చివర నుండి మరొక చివరకి ఒక గిన్ లాడిని కట్టండి. ఏదైన ఒక కార్డుని (1 నుండి 99) ఎంచుకోండి. క్లిప్‌తో గిన్‌లాడిపై సరైన స్థలంలో నంబర్ కార్డులను ఉంచండి. మీ స్నేహితులతో ఇతర కార్డులను ఉపయోగించి కూడా ఆడుకోండి.




సంఖ్యలను కలపడానికి గిన్‌లాడిని ఉపయోగించండి. ఇచ్చిన రెండు సంఖ్యల మధ్య ఉండే సంఖ్యల గురించి అడగండి.

© NCERT not to be republished

## సంఖ్యలను లెక్కించండి మరియు వ్రాయండి.







## ఖాళీ సంఖ్యలను పూరించడం ద్వారా జారుడు బల్ల మరియు నిచ్చెన గేమ్‌ను రూపొందించండి.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 100 | | 98 | 97 | 96 | 95 | | | 92 | |
| 81 | 82 | 83 | 84 | | 86 | 87 | 88 | | 90 |
| 80 | 79 | | 77 | 76 | | 74 | 73 | 72 | 71 |
| 61 | 62 | 63 | | 65 | 66 | | 68 | 69 | |
| | 59 | 58 | | 56 | | 54 | 53 | 52 | 51 |
| 41 | 42 | 43 | | 45 | | | 48 | | 50 |
| 40 | | 38 | 37 | 36 | | 34 | 33 | 32 | 31 |
| 21 | 22 | | 24 | 25 | | 27 | 28 | | 30 |
| 20 | 19 | 18 | 17 | 16 | 15 | | 13 | 12 | 11 |
| 1 | 2 | 3 | | 5 | 6 | | 8 | 9 | |

ఈ గేమ్‌ను ఆరుబయట ఆడవచ్చు (నిచ్చెనలు మరియు జారుడు బల్ల మాదిరి కదిలే కర్రలు మరియు తాళ్ల సహాయంతో సుద్దముక్కతో చతురస్రపు గడులు గీయండి). కొన్ని టాస్క్ కార్డులను చతురస్రపు గడులపై ఉంచవచ్చు. అంకెలు పరస్పర మార్పిడి చేయబడిన సంఖ్య వద్దకు దూకడం, మీ కుడివైపున ఉన్న ఒక సంఖ్యను వదిలి దూకడం మొదలైన సూచనలను ఇవ్వవచ్చు.



© NCERT not to be republished

ఈ క్రింది చిత్రాన్ని చూడండి



## మనం మాట్లాడుదాం

ఎ. చిత్రంలో ఏమి జరుగుతుందో గమనించి చర్చించండి.

బి. ఇచ్చిన చిత్రంలో మీరు గమనించిన వివిధ వస్తువులు ఏవి ?

సి. అక్కడ ఎన్ని ఇళ్లు ఉన్నాయి?

డి. చిత్రంలో ఎంత మంది ఉన్నారు?

ఇ. చెట్టు యొక్క ఆకులను చిత్రించడానికి ఎన్ని గీతలు ఉపయోగించాలో అంచనా వేయండి.

ఎఫ్. ఈ రకమైన పెయింటింగ్‌కి ఉన్న ప్రత్యేక పేరు మీకు తెలుసా?

జి. భారతదేశంలోని ఏ ప్రాంతం 'వార్లీ' పెయింటింగ్‌కు ప్రసిద్ధి చెందింది?

మీ స్వంత వార్లీ చిత్రాన్ని చిత్రించండి.



© NCERT
not to be republished

# 9

# ఉత్సవం



భారతీయ క్యాలెండర్ ప్రకారం మకర సంక్రాంతి, పొంగల్, బిహు మరియు లోహ్రీ వంటి ఉత్తరాయణ పండుగ శీతాకాలం నుండి వేసవి కాలంకు మార్పును సూచిస్తుంది. ఈ వేడుక ఎండాకాలం రావడాన్ని మరియు పంట కాలం ప్రారంభం కావడాన్ని సూచిస్తుంది. పిల్లలు వారి కుటుంబాలతో జరుపుకునే వివిధ స్థానిక పండుగల గురించి చర్చించండి. ప్రతి వేడుక యొక్క ప్రధాన అంశాలు మరియు పిల్లలతో చర్చించగలిగే వివిధ ఆకారాలు మరియు నమూనాలను కూడా కూడా చిత్రం సూచిస్తుంది.

© NCERT not to be republished



## గీయడం ద్వారా నమూనాలను కూడా విస్తరించండి

ఎ. 

బి. 

సి. 

డి. 

ఇ. 

ఎఫ్. 

జి. 

హెచ్. 

నమూనాలను కూడా తయారు చేయడానికి మూర్త వస్తువులను ఉపయోగించేలా పిల్లలను ప్రోత్సహించండి.



© NCERT not to be republished

## Let us Do

మున్నాకి  రంగులు వేయడం అంటే చాలా ఇష్టం. అతను తన బొటనవేలు మరియు వేళ్ల ముద్రను ఉపయోగించి ఒక నమూనాను సృష్టించాడు. ఇచ్చిన స్థలంలో మీ వేలిముద్రను ఉపయోగించి మీరు కూడా ఇలాంటి నమూనాను సృష్టించవచ్చు.















గులాబి రంగు తర్వాత ఏ రంగు రావాలి? ఎందుకు? చర్చించండి.

వివిధ రకాల కూరగాయలను సేకరించి, పెద్దల సహాయంతో వాటిని ముక్కలుగా చేయమని పిల్లలకు చెప్పండి. ఈ కూరగాయాల ముక్కలను ఉపయోగించి మీకు నచ్చిన నమూనాను రూపొందించండి.



© NCERT not to be republished

నమూనాలను చూడండి మరియు రంగులు వేయడం ద్వారా వాటిని విస్తరించండి.



నమూనాను పూర్తి చేయండి.



© NCERT not to be republished

నమూనాను అధ్యయనం చేయండి మరియు ఖాళీ సంఖ్యలను పూరించండి.



















© NCERT not to be republished

**మూర్తి, వాణి వాళ్ల అమ్మకు ముగ్గు లేదా రంగోలి వేయడంలో సహాయం చేస్తున్నారు. కింది ముగ్గును పూర్తి చేయడం ద్వారా మీరు వారికి సహాయం చేయండి.**





## ప్రాజెక్టు పని

ఎ. గులకరాళ్లు, పూలు, ఆకులు,గ్లాసులు, గిన్నెలు, కర్రలు, గాజులు, నాణేలు, టోపీలు మొదలైన వాటిని సేకరించి, వాటిని ఒక నమూనాలో అమర్చండి. ఆభరణాలు, పూల కుండీలు, కళా ప్రదర్శనలు మొదలైన వాటి యొక్క విభిన్న నమూనాలను తయారుచేయండి.

బి. ఆకులు, సీతాకోకచిలుక, జంతు చర్మాలు (పిల్లి, కుక్క, జీబ్రా, పులి), తేనెటీగలు మొదలైన ప్రకృతిలోని నమూనాలను మరియు కర్టెన్లు, చీరలు, దుపట్టాలు, టైల్స్ లలోని నమూనాలను గమనించండి.

సి. చుట్టూ కనిపించే వివిధ వస్తువులను సేకరించి, ఒక కోల్లెజ్‌ని రూపొందించండి.

డి. చప్పట్లు కొట్టడం, వేళ్లతో చిటికెలు వేయడం, పాదాలను స్టాంప్ చేయడం మొదలైన విభిన్న చర్యలను ఉపయోగించి నమూనాలను సృష్టించండి.

మన చుట్టూ ఉన్న ప్రపంచం ఆకారాలతో నిండి ఉంది. దేవాలయాలు, మసీదు, చర్చి, గురుద్వారా మరియు స్మారక కట్టడాల్లో మరియు వాటి చుట్టూ ఉన్న అందమైన నమూనాలను అన్వేషించడం ద్వారా భారతదేశం యొక్క గొప్ప వారసత్వాన్ని అభినందించేలా పిల్లలను ప్రోత్సహించండి. వివిధ కళారూపాలలోని నమూనాలు, నృత్య రూపాల్లో కదలికల నమూనాలు మొదలైన వాటిపై వారి పరిశీలనలను పంచుకోమని కూడా వారిని అడగండి.



© NCERT not to be republished

# 10 నేను నా రోజును ఎలా గడపగలను?





హలో ఫ్రెండ్స్, నేను పిహుని. నా వయస్సు 6 సంవత్సరాలు. నేను ఈ రోజు ఉదయం నుండి రాత్రి వరకు ఏమి చేస్తానో, నా దినచర్యను పంచుకుంటాను.

చూడండి, సూర్యుడు ఆకాశంలో ఉదయిస్తున్నాడు. ఇది ఉదయపు వేళ





నేను ఉదయం మంచం మీద నుండి లేచి ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగుతాను.

యోగా లేదా వ్యాయామంతో నా రోజు మొదలవుతుంది.





తరువాత, నేను పళ్ళు తోముకొని స్నానం చేస్తాను.

నేను అల్పాహారం తిని పాఠశాలకు సిద్ధం అవుతాను.





© NCERT not to be republished

నేను పాఠశాలలో నా తోటి విద్యార్థులతో కలిసి చదువుకుంటాను మరియు ఆడుకుంటాను.





సూర్యుడు ఆకాశంలో ప్రకాశిస్తున్నాడు. ఇది మధ్యాహ్నం సమయం. నేను చేతులు కడుక్కుని, నా స్నేహితులతో కలిసి భోజనం చేస్తాను.



పాఠశాల నుంచి ఇంటికి వచ్చి కాసేపు విశ్రాంతి తీసుకుంటాను.





చూడండి, సూర్యుడు అస్తమిస్తున్నాడు. ఇది సాయంత్రం సమయం. నేను నా స్నేహితులతో ఆడుకుంటాను. మరియు తరువాత చదువుకుంటాను.



అక్కడ చూడండి, ఆకాశంలో చంద్రుడు మరియు నక్షత్రాలు కనిపిస్తున్నాయి. ఇది రాత్రి సమయం.



నేను నా కుటుంబంతో కలిసి రాత్రి భోజనం చేస్తాను.



నేను కథల పుస్తకం చదివి రాత్రి నిద్రపోతాను.

© NCERT not to be republished

## మనం మాట్లాడుకుందాం

ఎ. మీ దినచర్య ఏమిటి?
బి. మీరు ఎప్పుడు పళ్ళు తోముకుంటారు?
సి. మీరు ఎప్పుడు స్నానం చేస్తారు?

## మనం చేద్దాం

ఎ. మీరు ఉదయం చేసే కార్యకలాపాలకు టిక్ ✓ చేయండి.






బి. పగటిపూట మీరు చేసే లేదా చూసే కార్యకలాపాలు లేదా పనులను టిక్ ✓ చేయండి.






సి. మీరు రాత్రిపూట చేసే కార్యకలాపాలకు టిక్ ✓ చేయండి






© NCERT not to be republished

**చిత్రాన్ని చూడటం ద్వారా సమయాన్ని అంచనా వేయండి. ఆ సమయంలో మీరు ఏమి చేస్తారో మీ స్నేహితులతో చర్చించండి.**



## మనం చేద్దాం

**సాధారణంగా ఎక్కువ సమయం తీసుకునే పనికి రంగు వేయండి**

ఎ.





బి.





© NCERT not to be republished

# ఋతువులు



వేసవి



వసంతం



వర్షాకాలం



శీతాకాలం

పై చిత్రాలను చూడండి. వేసవి, శీతాకాలం, వసంత మరియు వర్షాకాలం మధ్య తేడాలను చర్చించండి.

## ఋతువులతో వస్తువులను సరిపోల్చండి.

వర్షాకాలం

వేసవికాలం




వసంతకాలం

శీతాకాలం

© NCERT not to be republished

## మనం మాట్లాడుకుందాం

ఎ. వేసవి కాలంలో మీరు ఏమి తినడానికి ఇష్టపడతారు?

బి. చలికాలంలో మీరు ఏ దుస్తులు ధరించడానికి ఇష్టపడతారు?

## మనం చేద్దాం

**ఋతువుల పేరును వ్రాసి వాటిని చిత్రాలతో సరిపోల్చండి.**



© NCERT not to be republished

## ప్రాజెక్టు పని

వివిధ ఋతువులలో మరియు స్థానిక పండుగలలో చేసే వారికి ఇష్టమైన ఆహార పదార్థాల చిత్రాలను గీయమని లేదా అంటించమని పిల్లలకు చెప్పండి.

# 11 ఎన్ని సార్లు?

## ఒక వినోద ఉద్యానవనానికి సందర్శన

పిల్లల బృందం ఒక వినోద ఉద్యానవనాన్ని సందర్శించారు.






మొత్తం పిల్లలు

2 + 2 + 2 + 2 = ☐

మనలో ☐ మంది గుర్రపు ఊయల మీద కూర్చోవచ్చు.




3 బోగీలు ఉన్నాయి. 3 + 3 + 3 = ☐

మొత్తం ☐ పిల్లలు 3 బోగీల్లో కూర్చోవచ్చు.

© NCERT not to be republished




☐ + ☐ + ☐ + ☐ = ☐

మొత్తం ☐ పిల్లలు ఊయలలో కూర్చోవచ్చు.

ఊయల మీద స్వారీ చేసిన తర్వాత, పిల్లలు జిలేబీ తినాలని ప్లాన్ చేసుకున్నారు. ప్రతి ప్లేట్ జిలేబీలో 3 ముక్కలు ఉంటాయి. వారు 6 ప్లేట్ల జిలేబీలను ఆర్డర్ చేశారు.



☐ + ☐ + ☐ + ☐ + ☐ + ☐ = ☐

3 యొక్క 6 సార్లు(మూడును ఆరుతో గుణిస్తే) ఎంత అవుతుంది ☐

చిత్రంలో ఎంత మంది పిల్లలు ఉన్నారు? ఒక్కో కంపార్ట్ మెంట్‌లో ఎంత మంది పిల్లలు కూర్చున్నారు? రైడ్‌లో ఉన్న మొత్తం పిల్లల సంఖ్య ఎంత? వంటి ప్రశ్నల ద్వారా ప్రతి కృత్యంలోని సమూహాల సంఖ్యను చర్చించండి.



© NCERT not to be republished



## బస్సులో ప్రయాణం

2 + 2 + 2 + 2 + 2 + 2 + 2 + 2 + 2 = ☐

2 యొక్క 9 సార్లు = ☐

బస్సులో ఉన్న మొత్తం వ్యక్తుల సంఖ్య = ☐

బస్సులో కొన్ని నీళ్ల సీసాల డబ్బాలు ఉంచారు. వాటిని లెక్కించండి.



☐ + ☐ + ☐ + ☐ = ☐

5 యొక్క 4 సార్లు = ☐

బస్సులోని మొత్తం బాటిళ్ల సంఖ్య = ☐

© NCERT not to be republished

చీను దుకాణంలో ఎరేజర్లు, పెన్సిళ్లు, ఆపిల్స్ ప్యాక్‌లలో కొన్నాడు. ప్రతి దాని యొక్క మొత్తం కనుగొనండి.

ఎ. 

2 + ____ + ____ + ____ = ____ ఎరేజర్లు

2 యొక్క 4 సార్లు = ____

ఎరేజర్ల యొక్క మొత్తం సంఖ్య = ____

బి. 

3 + ____ + ____ + ____ + ____ = ____ పెన్సిళ్లు

3 యొక్క 5 సార్లు = ____

పెన్సిళ్ల యొక్క మొత్తం సంఖ్య = ____

సి. 

3 + ____ + ____ = ____ ఆపిల్స్

3 యొక్క 3 సార్లు = ____

ఆపిల్స్ యొక్క మొత్తం సంఖ్య = ____



## ప్రాజెక్టు పని

సైకిల్ చక్రం గీయండి. మీ స్నేహితుల ఇంట్లో ఎన్ని సైకిళ్ళు ఉన్నాయో వారిని అడగండి. అన్ని సైకిల్లలో కలిపి మొత్తం చక్రాల సంఖ్య ఎంత?

© NCERT not to be republished

# 12 మనం ఎంత ఖర్చు చేయగలం?



రియా ₹ 1, ₹ 2, ₹ 5, ₹ 10 నాణేల సంఖ్యను లెక్కించడం ప్రారంభించగా, సాహిల్ ₹ 10, ₹ 20, ₹ 50 మరియు ₹ 100 నోట్లను లెక్కించడం ప్రారంభించాడు. ఈ నాణేలు మరియు నోట్లను చూడండి మరియు వాటి విలువలను క్రింద వ్రాయండి.

| | | | |
|---|---|---|---|
|  |  |  |  |
| ₹ 1 | | | |
|  |  |  |  |
| ₹ 10 | | | |

© NCERT not to be republished

## రహీం కాక - బొమ్మలను అమ్మేవాడు




### మనం చేద్దాం

ఎ. ఒక బంతి  ధర ₹ 20.

రియా బంతికి ______ ₹ 5 నాణేలను ఇస్తుంది.

సాహిల్ బంతికి ______ ₹ 10 నోట్లు ఇచ్చాడు.

బి. మీరు ₹ 10కి కొనగల బొమ్మల పేరు చెప్పండి.

సి. మీరు ₹ 20కి కొనగల బొమ్మల పేరు చెప్పండి.

డి. ఒక కారు ఖరీదు ₹ 14. రియా దగ్గర ₹ 10 ఉన్నాయి. అయితే కారు కొనడానికి ఆమెకు ఇంకా ఎంత డబ్బు కావాలి?

ఇ. రియా, సాహిల్ వద్ద కలిసి ₹ 30 ఉన్నాయి. వారు కొనుగోలు చేయగల బొమ్మల పేర్లు రాయండి.?

© NCERT not to be republished

మొత్తాన్ని కనుగొని, సరైన ఎంపికను టిక్ ✓ చేయండి.






## మనం ఆడుకుందాం

**కాగితపు స్లిప్‌లతో మీ స్వంత కరెన్సీ నోట్లు, నాణేలను తయారు చేయండి. తరగతి గదిలో షాపింగ్ ఆట ఆడండి.**

కొంతమంది పిల్లలు దుకాణదారులుగా మరికొందరు వినియోగదారులుగా ఉంటారు. కాగితపు స్లిప్పులతో తయారుచేసిన డబ్బును ఉపయోగించి వస్తువులను కొనుగోలు చేయనివ్వండి. వివిధ కాంబినేషన్లలో డబ్బు చెల్లించేలా వారిని ప్రోత్సహించండి.□□□□□□□□।



© NCERT not to be republished

## ఇచ్చిన కరెన్సీని ఉపయోగించి వివిధ కలయికలలో మొత్తాన్ని గీయండి





₹ 20

₹ 10

₹ 13

₹ 8

© NCERT not to be republished

## గీతను గీయడం ద్వారా అదే మొత్తాన్ని సరిపోల్చండి.

ఎ.

బి.

సి.



## డబ్బు ఆదా చేయడం మంచి అలవాటు. చర్చించండి.



### ప్రాజెక్టు పని

మీ తోబుట్టువులు లేదా పెద్దల సహాయంతో మీ ఇంటి వద్ద ఒక ఖాళీ పెట్టెతో మీ స్వంత కిడ్డీ బ్యాంక్ ను తయారు చేయండి.



ఇచ్చిన మొత్తానికి కాగితపు స్లిప్పులతో చేసిన డబ్బుని ఉపయోగించి వేర్వేరు కలయికలను రూపొందించమని పిల్లలను అడగండి।



© NCERT not to be republished

13

# చాలా ఆట బొమ్మలు

0124CH13






చిత్రాన్ని చూడండి మరియు వివిధ బొమ్మల సంఖ్యను కనుగొనండి.

ఏనుగులు  ☐ టెడ్డీ బేర్లు  ☐

కార్లు  ☐ బొమ్మలు  ☐

**కంటే ఎక్కువ/కంటే తక్కువ/సమానంగా** అనే పదాలు ఉపయోగించి కింది వాక్యాలను పూర్తి చేయండి.

ఎ. బొమ్మల సంఖ్య  __________ కార్ల సంఖ్య .

బి. ఏనుగుల సంఖ్య  __________ బొమ్మల సంఖ్య .

సి. టెడ్డీ బేర్ల సంఖ్య  __________ ఏనుగుల సంఖ్య .

డి. కార్ల సంఖ్య  __________ టెడ్డీ బేర్ల సంఖ్య .

© NCERT not to be republished

## రంగురంగుల పువ్వులు

మీరు తోటలో ఎక్కువగా చూసే పువ్వుల రంగు చెప్పండి



## రంగురంగుల పువ్వుల చిత్రాన్ని చూడండి మరియు పువ్వుల సంఖ్యను వ్రాయండి.

నీలం రంగు పువ్వులు  ☐ నారింజ రంగు పువ్వులు  ☐

ఎరుపు పువ్వులు  ☐ ఊదా రంగు పువ్వులు  ☐

ఎ . తక్కువ సంఖ్యలో ఉన్న పువ్వుల రంగును పేర్కొనండి.

______________

బి. ఎక్కువ సంఖ్యలో ఉన్న పువ్వుల రంగును పేర్కొనండి.

__________________

## సత్యం లేదా అసత్యం

ఎ. నీలం పువ్వుల  కంటే ఎరుపు పువ్వుల సంఖ్య ఎక్కువ  . ☐

బి. ఊదారంగు పువ్వుల కంటే నారింజ పువ్వుల  సంఖ్య తక్కువ  . ☐



## ప్రాజెక్టు పని

ఎ. రంగురంగుల పువ్వుల అంచుతో కార్డును తయారు చేయండి.

బి. మీ తరగతిలో ఎంత మంది పిల్లల పేర్లలో 3 అక్షరాలు ఉన్నాయి, ఎంత మంది పిల్లల పేర్లలో 4 అక్షరాలు ఉన్నాయి మరియు ఎంత మంది పిల్లల పేర్లలో 4 కంటే ఎక్కువ అక్షరాలు ఉన్నాయి కనుక్కోండి.

© NCERT not to be republished



# పజిల్స్

ఎ. కోపాల్ క్రింది చిత్రంలో చూపిన విధంగా నంబర్ కార్డులను అమర్చగా అనయ వాటిని గిన్నెలతో దాచాడు. మీరు ఆ సంఖ్యలను గుర్తించగలరా?




మీరు మీ చేతులను ఉపయోగించి నంబర్ కార్డులలోని నంబర్‌లను దాచి మీ స్నేహితులతో ఈ ఆట ఆడవచ్చు.

బి. కర్ర దుంగల సంఖ్యను లెక్కించండి. అవి 3 దుంగలా లేదా 4 దుంగలా?




సి. జరీనా గ్లాసుల్ని ఈ విధంగా అమర్చింది. అమరికను విస్తృతపర్చడంలో ఆమెకు సహాయం చేయండి.



____________ ____________

© NCERT not to be republished

డి. 1 నుండి 10 వరకు సంఖ్యలను కనుగొనండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| డు | రెం | మూ | ఏ | మ | య | క |
| ఒ | క | టి | డు | మూ | ఎ | టి |
| ది | ఇ | ఆ | రు | ఐ | ని | ఆ |
| నా | లు | గు | ఎ | దు | మి | లు |
| లు | క | రు | తొ | మ్మి | ది | నా |
| క | టి | ప | ది | నా | రెం | ప |



ఇ. 1 నుండి 5 వరకు అంకెలను ఇచ్చిన బంతుల్లో రెండు వైపులా మొత్తం సమానంగా ఉండేలా పూరించండి.



© NCERT not to be republished

ఎఫ్. గిల్లుకి ఇష్టమైన సంఖ్య 8. అడిగిన ప్రశ్నకు సమాధానం 8 అయితే, అతను సంతోషిస్తాడు లేకపోతే అతను బాధ పడతాడు.

సమాధానం 8 మాత్రమే వచ్చే కొన్ని ప్రశ్నలను గిల్లును అడగండి.

జి. △, □ మరియు ◯ ఆకారాలతో గడులను పూరించండి. గడులలో ఏదైనా ఆకారం అడ్డు వరుసలో గానీ లేదా నిలువు వరుసలోగానీ ఒకసారి మాత్రమే ఉండేలా పూరించండి.








హెచ్. 4 గుండీలు, 4 గులకరాళ్లు, 4 గింజలు, 4 మట్టి బంతులు మొదలైన 4 విభిన్న వస్తువులను (ప్రతి వస్తువు 4 ఉండాలి) తీసుకోండి. ఇప్పుడు ప్రతి వస్తువు అడ్డు వరుసలో గానీ, నిలువు వరుసలో గానీ ఒక్కసారి మాత్రమే వచ్చే విధంగా గడులలో ఉంచండి.







మీరు ఇంకా వేరే విధంగా దీనిని పూరించగలరా?

ఐ. నేను ఎవరిని? (అద్దం మీకు సహాయం చేస్తుంది.)







© NCERT not to be republished

జె. నేను ఎవరిని?

i. నేను 5 మరియు 10 మధ్య ఉంటాను . తలకిందులుగా నన్ను చూసినప్పుడు నేను మరో మూడు పెరుగుతాను.

ii. నేను 8 కంటే 3 ఎక్కువ మరియు 14 కంటే 3 తక్కువ.

iii. నేను 50 తర్వాత 54కి ముందు ఉంటాను . నా అంకెల మొత్తం 7.

iv. నేను 40 కి ముందు వెంటనే ఉంటాను .

v. నాకు 5ని కలిపితే 24 వస్తుంది.

vi. నేను 35 తర్వాత వెంటనే ఉంటాను .

vii. నా నుండి 8 తగ్గిస్తే 14 మిగులుతుంది.

కె. ఆరు అగ్గిపుల్లలను ఉపయోగించి సున్నా తయారు చేసారు. ఒక్క అగ్గిపుల్లని మార్చడం ద్వారా ఏదైనా ఇతర సంఖ్యను తయారు చేయగలరా?



ఎల్. ఖాళీ భాగాన్ని కనుగొని కుండను పూర్తి చేయండి.





© NCERT not to be republished

ఎం. మీరు 25 నుండి 5ని ఎన్ని సార్లు తీసివేయగలరు?

ఎన్. రాను దగ్గర 3 విత్తనాలున్నాయి. ఆమె వాటిని ఇచ్చిన చార్ట్ లోని ఏదైనా 3 సంఖ్యలపై ఉంచాలనుకుంటుంది. కానీ ఆ సంఖ్యల మొత్తం 17 అవ్వాలి. రాను సంఖ్యలను కనుగొనడంలో సహాయం చేయగలరా.

| | | | |
|---|---|---|---|
| 4 | 9 | 6 | 7 |
| 16 | 0 | 8 | 5 |
| 15 | 13 | 1 | 2 |
| 17 | 10 | 3 | 12 |

మీరు దీన్ని ఎన్ని విధాలుగా చేయగలరు?

మీ దగ్గర 2 విత్తనాలు ఉంటే, మొత్తం 17 పొందడానికి మీరు వాటిని ఏ సంఖ్యలపై ఉంచుతారు?

ఒ. సరైన నీడ చుట్టూ గీత గీయండి.






© NCERT not to be republished

పి. క్రింద ఇవ్వబడిన కార్డ్ లో 5 నుండి 9 వరకు సంఖ్యలను అడ్డు వరుస మొత్తం మరియు నిలువు వరుస మొత్తం ఒకేలా ఉండేలా వ్రాయండి.








క్యు. కూడిక లేదా తీసివేత చేయడం ద్వారా మధ్యలో ఇచ్చిన సంఖ్యను పొందడానికి ప్రయత్నించండి.




ఆర్. లో సరైన సంఖ్యలను వ్రాయండి .






© NCERT not to be republished

ఎస్. సరిత వద్ద విభిన్న విలువగల నాలుగు నాణేలు ఉన్నాయి.



సరిగ్గా ₹ 49 ఖర్చు చేయడానికి కనీసం ఎన్ని నాణాలు కావాలి?

టి. నారింజ విలువను కనుగొనండి  .




యు. మనం బంతి ఆట ఆడుదాం




i. మొత్తం 15 అయ్యే విధంగా 3 బంతులను ఎంచుకోండి.

ii. గరిష్ట స్కోర్ పొందడానికి కావాల్సిన 3 బంతులను ఎంచుకోండి.

iii. కనీస స్కోర్ పొందడానికి కావాల్సిన 3 బంతులను ఎంచుకోండి.

© NCERT not to be republished

## నోట్స్

© NCERT
not to be republished

## నోట్స్

© NCERT not to be republished